వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 1, జూన్ 2026 | 16 పేజీలు






గోదావరి తీరంలో వైభవంగా 2లో

# నదీ హారతి

గోదావరి హారతి వీక్షించిన మంత్రులు, ప్రజాప్రతినిధులు



బదిలీతో సరిపెట్టిన ఉన్నతాధికారులు..

వెనుకాడుతున్న విజిలెన్స్..!!

డాక్యుమెంట్ రైటర్లు..

నకిలీ ఆధార్ ముఠాపై

క్రిమినల్ కేసులు

పెట్టాలని డిమాండ్

2లో

## రిజిస్ట్రేషన్ స్కామ్

# సూత్రధారులపై చర్యలేవీ..?

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఒకదశాబ్దం క్రితం మరణించిన వ్యక్తి పేరుమీద జరిగిన అక్రమ భూ రిజిస్ట్రేషన్ ఉదంతం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. “డబ్బులు ఇస్తే చనిపోయిన వ్యక్తినైనా బ్రతికించి రిజిస్ట్రేషన్ చేస్తారు” అనే రీతిలోసాగిన ఈ అక్రమ భాగోతంపై “వార్త” దినపత్రిక వరుస కథనాలతో నిలదీసింది. అయితే, ఈ వ్యవహారంలో ఉన్నతాది. కారుల చర్యలు కేవలం “కంటితుడుపు” వ్యవహారంగానే సాగుతున్నా యనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# కలెక్టరేట్‌లో జలగలు

- పలు శాఖల్లో ఏళ్ల తరబడి పాతుకపోయిన అధికారులు
- బదిలీ కాకుండా పైరవీలు చేయించుకుంటున్న వైనం
- మానుకోటలో ఉద్యోగం చేయడం అంత సులువా..?



2లో

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం జిల్లాల పునర్విభజనలో భాగంగా 2016లో మహబూబాబాద్ నూతన జిల్లాగా ఏర్పడింది. జిల్లా ఏర్పడిన నాటి నుండి నేటి వరకు జిల్లాలోని పలు శాఖల్లో కొంతమంది జిల్లా అధికారులు, కిందిస్థాయి అధికారులు బదిలీ కాకుండా ఏళ్లతరబడి జిల్లాలోనే పాతుకపోయారు. పలు దఫాలుగా జిల్లాలో సాధారణ బదిలీలు జరిగిన కొంతమంది అధికారులు మాత్రం రికమెండేషన్‌లు చేయించుకొని మరీ జిల్లాలోనే కొనసాగుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు బదిలీలపై ఎందుకు దృష్టి సారించడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు.






## సింగరేణి ఆర్జించిన లాభాలేంత..?

ఈ ఏడాది కార్మికులకు వాటా పంచేనా...?

ఆర్థిక సంవత్సరం ముగిసి రెండు మాసాలు

లాభాలపై స్పష్టత ఇవ్వని సింగరేణి



2లో




# ఇదేందయ్యా...! శివయ్యా..!!

## భక్తుల ఇక్కట్లు...! ఖాళీగా వీఐపీ కుర్చీలు..

## మెట్లపైనే సామాన్యుల తిప్పలు...

**కాళేశ్వరం(పలిమెల), మే 31, ప్రభాతవార్త** ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో అత్యంత వైభవంగా జరిగే నవరత్న మాల హారతి వేడుకను వీక్షించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అయితే, ఆలయ పరిసరాల్లో భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గంటల తరబడి వేచి ఉన్న సామాన్య భక్తులకు కూర్చోవడానికి కుర్చీలు లేకపోవడంతో, వారు చేసేదేమీ లేక ఘాట్ మెట్లపైనే కూర్చోవలసి వచ్చింది. మరోవైపు, ప్రముఖుల కోసం కేటాయించిన వీఐపీ గ్యాలరీలోని కుర్చీలు చాలా వరకు ఖాళీగా దర్శనమిచ్చాయి. మెట్లపై కూర్చోలేక ఇబ్బంది పడుతున్న వృద్ధులు, మహిళలు ఆ ఖాళీ కుర్చీల్లో కూర్చునేందుకు ప్రయత్నించారు. అయితే, అక్కడ భద్రతగా ఉన్న పోలీసులు భక్తులను లోపలికి రానివ్వకుండా అడ్డుకున్నారు. వీఐపీలు రాకపోయినా, కుర్చీలు ఖాళీగా ఉన్నా సామాన్యులను అనుమతించబోమంటూ పోలీసులు కఠినంగా వ్యవహరించడంపై భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దేవుడి దర్శనం, హారతి వేడుక అందరికీ సమానమే అయినప్పుడు.. ఖాళీగా ఉన్న కుర్చీల్లో కూడా కూర్చోనివ్వకుండా మెట్లపై కూర్చోబెట్టడం ఎంతవరకు న్యాయం..? అని పలువురు భక్తులు ఆలయ అధికారులు, పోలీసుల తీరుపై మండిపడుతున్నారు.

### గోదావరి హారతి వీక్షించిన మంత్రులు, ప్రజాప్రతినిధులు...

**కాళేశ్వరం(పలిమెల), మే 31, ప్రభాత వార్త :** సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా కాళేశ్వరంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఆదివారం సాయంత్రం గోదావరి నది తీరంలో వైభవంగా నిర్వహించిన గోదావరి హారతిని తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వీక్షించారు.వారితో పాటు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ఏఐసీసీ సభ్యుడు రుద్రరాజు, దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్ , కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితర అధికారులు హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు.వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ నిర్వహించిన గోదావరి హారతి భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తింది. గోదావరి తీరాన దీపాల వెలుగులతో అలంకరించిన ఘాట్‌లు, హారతి సందర్భంగా నెలకొన్న భక్తిమయ వాతావరణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా మంత్రులు పుష్కరాల ఏర్పాట్లు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సరస్వతి అంత్య పుష్కరాల నిర్వహణలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ భక్తులకు మెరుగైన సేవలు అందిస్తున్నారని వారు పేర్కొన్నారు.













# సింగరేణి ఆర్జించిన లాభాలేంత..?

## ఈ ఏడాది కార్మికులకు వాటా పంచేనా...?

## ఆర్థిక సంవత్సరం ముగిసి రెండు మాసాలు

## లాభాలపై స్పష్టత ఇవ్వని సింగరేణి

**భూపాలపల్లి, మే31, ప్రభాతవార్త:** ఉత్తర తెలంగాణ జిల్లాల్లో విస్తరించి ఉన్న ఏకైక భారీ పరిశ్రమ సింగరేణి కాలరీస్ కంపనీలో ప్రతి ఏటా ఆర్జించిన లాభాలను ప్రకటించటంలో జాప్యం చేస్తున్నది. ఓ వైపు వచ్చిన లాభాల విషయంపై స్పష్టత రాకపోగా అందులో నుండి కార్మికులకు వాటా విషయం ప్రకటించాల్సి ఉంది. కార్మికుల శ్రమ శక్తితో సింగరేణి సంస్థ లాభాల బాటలో పయనిస్తున్న క్రమంలో ప్రతి ఏటా వాటాను చెల్లించటంలో యాజమాన్యం మాత్రం జాప్యం చేయటం పట్ల కార్మిక లోకం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. ప్రతి ఏటా ఆనాదిగా వస్తున్న వాటాను చెల్లించే విషయంలో పోరాటాల ద్వారానే సాధించుకోవాల్సి న పరిస్థితి నెలకొంది. నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నా, నేడు బంగారు కలలు కన్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్నా అదే పరిస్థితి నెలకొనటం పట్ల కార్మిక కుటుంబాలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా సింగరేణి సంస్థ ఉత్పత్తి లక్ష్యాలను పెంచుతున్నప్పటికీ కార్మికులు మరింత ఉత్సాహంతో పని చేస్తూ నిర్దేశిత లక్ష్యాలను అధిగమించి సంస్థను అగ్రభాగానా నిలిపి లాభాల్లో దూసుకు పోయేందుకు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. లాభాల వాటా కోసం సమ్మె బాట పడితే కాని సంస్థ స్పందించే అవకాశం ఉండేది కాదు. 1999 నుండి సింగరేణి కార్మికుల అంకుఠిత దీక్ష ఫలితంగా లాభాలను వరుసగా గడించటం జరుగుతున్నది. అయితే దేశంలో ఏ ప్రభుత్వ రంగ సంస్థ చెల్లించని విధంగా సింగరేణి పరిశ్రమలోని ఉద్యోగులకు ఇప్పటి వరకు కోట్లాది రూపాయలను వాటా కింద పంపిణీ చేయటం జరిగింది. 1999-2000లో అప్పటి సీపీఐ, ఏఐటియుసి నాయకుల చొరవతో 10 శాతంతో మొదలైన వాటా ప్రతి ఏటా పెరుగుతున్నది. సింగరేణి యాజమాన్యం వాటా పెంచుతున్నందున రెట్టింపు ఉత్సాహంతో కార్మికులు సైతం అదే రీతిలో ఉత్పత్తి ఉత్పాదకతను గణనీయంగా పెంచటంలో తమ రక్తాన్ని చెమటగా మార్చి పని చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ సారి గత ఆర్థిక సంవత్సరం సాధించిన లాభాల్లో మాత్రం 35 శాతం వాటాను ఇవ్వాలని కార్మికులు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

### 1999-2000 నుంచి కార్మికులకు లాభాల వాటా..

సింగరేణి పరిశ్రమ 1999కు ముందు ఖాయిలా పడి మూతపడే దిశగా పయనిస్తున్న క్రమంలో నాటి ఉమ్మడి తెలంగాణ రాష్ట్రాల సీఎం చంద్రబాబునాయుడు సంస్కరణలకు తెరతీశాడు. అదే సమయంలో సీపీఐ ఎంపి, ఏఐటియుసి జాతీయ నాయకుడుగురుదాస్‌దాస్ గుప్తా ఆధ్వర్యంలో నాయకులు సింగరేణిలో సమ్మెల నివారణతో పాటు ఉత్పత్తి పెంపుకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి సింగరేణిలో లాభాలు వస్తే కార్మికులకు వాటా ఇవ్వాలని కోరగా అందుకు సానుకూలంగా సీఎం స్పందించారు. ఆ ఆర్థిక సంవత్సరంలో గని కార్మికులు సంస్థను కాపాడుకోవటం కోసం ఉత్సాహంగా పని చేసి నిర్దేశిత లక్ష్యాను సాధించటంతో పాటు లాభాలను ఆర్జించుటకు కారకులయ్యారు. దీంతో ఇచ్చిన మాట ప్రకారం 1999-2000 నుండి వాటాను మొదటి సారిగా 10 శాతం ఇవ్వటం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతి ఏటా వాటాను అధికారంలో ఉన్న పాలక ప్రభుత్వం వాటాను పెంచుతూ వచ్చింది. సింగరేణి యాజమాన్యం ఏటా ఆర్జించే లాభాల నుండి వాటాను ప్రకటించటం కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి నివేదికలను పంపిన అనంతరం పరిశీలన చేసిన తర్వాత వాటాను ప్రకటించటం జరుగుతుంది. గత ఏడాది లాభాల వాటాను 34 శాతం ప్రకటించి కార్మికులకు అందజేయటం జరిగింది. ఈ సారి మరింత పెంచే అవకాశాలు కనబడుతున్నాయి.



### రిజిస్ట్రేషన్ స్కామ్

# సూత్రధారులపై చర్యలేవీ..?

## బదిలీతో సరిపెట్టిన ఉన్నతాధికారులు..

## వెనుకాడుతున్న విజిలెన్స్..!!

## డాక్యుమెంట్ రైటర్లు..

## నకిలీఆధార్ ముఠాపై క్రిమినల్ కేసులుపెట్టాలని డిమాండ్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఒకదశాబ్దం క్రితం మరణించిన వ్యక్తి పేరుమీద జరిగిన అక్రమ భూ రిజిస్ట్రేషన్ ఉదంతం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. "డబ్బులు ఇస్తే చనిపోయిన వ్యక్తినైనా బ్రతికించి రిజిస్ట్రేషన్ చేస్తారు" అనే రీతిలోసాగిన ఈ అక్రమ భాగోతంపై "వార్త" దినపత్రిక వరుస కథనాలతో నిలదీసింది. అయితే, ఈ వ్యవహారంలో ఉన్నతాధికారుల చర్యలు కేవలం "కంటితుడుపు" వ్యవహారంగానే సాగుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### కేవలం బదిలీతోనే సరి.. క్రిమినల్‌చర్యలు శూన్యం..!

ఈదారుణ అక్రమ బదిలీ వెలుగులోకి రాగానే సబ్‌రిజిస్ట్రార్‌ను ఉన్నతాధికారులు బదిలీ చేశారు. కానీ, ఈ కుంభకోణానికి ప్రధాన కారకులైన ఇతర సూత్రధారులను మాత్రం చేరదీస్తున్నట్లు కనిపిస్తోంది. రిజిస్ట్రేషన్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ నకిలీ పత్రాలను సృష్టించడంలో కీలకపాత్ర పోషించిన సదరు డాక్యుమెంట్ రైటర్‌పై గానీ, ప్రభుత్వ నిబంధనలను తుంగలోతొక్కి దొంగ ఆధార్‌కార్డులు సృష్టించిన నకిలీ ముఠాపై గానీ ఇంతవరకు ఎలాంటి పోలీస్‌కేసులు నమోదు కాకపోవడం పలుఅనుమానాలకు తావిస్తోంది.

### విజిలెన్స్ విచారణ ఏమైంది..?

విజిలెన్స్ విచారణ ఏమైంది..? ఈ భూ కుంభకోణంపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రంగంలోకిదిగి విచారణ చేపట్టినట్లు సమాచారం ఉన్నప్పటికీ, ఆ నివేదిక ఏమైందనేది ఇప్పటివరకు బహిర్గతం కాలేదు. బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలియకపోవడంతో, విచారణను నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయా అని బాధితులు, స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కేవలం బదిలీలతో సరిపెట్టకుండా, నకిలీఆధార్ కార్డులు సృష్టించినవారిపై, ఇందుకు సహకరించిన డాక్యుమెంట్ రైటర్లపై ఫోర్జరీ, చీటింగ్ కేసులు నమోదుచేసి జైలుకు పంపాలని బాధితులు, ప్రజాసంఘాలు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నాయి.

### ఐదుగురు కలెక్టర్‌లు మారినా

# అధికారులు మారడంలేదు

## -పలు శాఖల్లో ఏళ్ల తరబడి పాతుకపోయిన అధికారులు

## -బదిలీ కాకుండా పైరవీలు చేయించుకుంటున్న వైనం

## -మానుకోటలో ఉద్యోగం చేయడం అంత సులువా..?

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం జిల్లాల పునర్విభజనలో భాగంగా 2016లో మహబూబాబాద్ నూతన జిల్లాగా ఏర్పడింది. జిల్లా ఏర్పడిన నాటి నుండి నేటి వరకు జిల్లాలోని పలు శాఖల్లో కొంతమంది జిల్లా అధికారులు, కిందిస్థాయి అధికారులు బదిలీ కాకుండా ఏళ్లతరబడి జిల్లాలోనే పాతుకపోయారు. పలు దఫాలుగా జిల్లాలో సాధారణ బదిలీలు జరిగిన కొంతమంది అధికారులు మాత్రం రికమెండేషన్‌లు చేయించుకొని మరీ జిల్లాలోనే కొనసాగుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు బదిలీలపై ఎందుకు దృష్టి సారించడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు. అలాగే కొంతమంది జిల్లా అధికారులు బదిలీపై వెళ్లి వెంటనే డిప్యూటేషన్ మీద మరల అదే స్థానంలో కొనసాగడంలో ఆంతర్యం ఏంటని పలువురు గుసగుసలాడుతున్నారు. మహబూబాబాద్ జిల్లాలో ఉద్యోగం చేయడంపై అధికారులు మక్కువ చూపడంతో జిల్లాలో ఉద్యోగం చేయడం అంత సులువా అని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాస్థాయి అధికారులు రెండు నుండి మూడు సంవత్సరాల మధ్యలో బదిలీ కావాల్సి ఉండగా కిందిస్థాయి ఉద్యోగులు నాలుగు సంవత్సరాలకు 40శాతం ఆధారంగా బదిలీ కావాల్సి ఉండగా పలు శాఖల్లో అనేకమంది బదిలీ కాకుండా జిల్లాను అంటిపెట్టుకొని ఉంటున్నారు. జిల్లా ఏర్పడి నాటి నుండి ఇప్పటి వరకు ఐదుగురు కలెక్టర్లు మారినా జిల్లా అధికారులు మారకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. పలువురు అధికారులు జిల్లాను వీడకుండా ఉండడం వెనుక ఆంతర్యం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి బదిలీపై వెళ్లి డిప్యూటేషన్ మీద వచ్చే అదే సీటులో కొనసాగుతున్న అధికారులను తక్షణమే బదిలీ చేయాలని, అదేవిధంగా ఇప్పటి వరకు పలు శాఖల్లో పనిచేస్తూ బదిలీ కాని జిల్లా అధికారులు, కిందిస్థాయి ఉద్యోగులను తక్షణమే బదిలీ చేసి నూతన అధికార యంత్రాంగాన్ని తీసుకొస్తే జిల్లాలో అభివృద్ధి పరుగులు పెడుతుందని ప్రజలు కోరుతున్నారు.




# అంత్యపుష్కరాలను ఏటీఎంగా మార్చుకున్న దుద్దిళ్ల కుటుంబం

**పుష్కర ఏర్పాట్లకు కేటాయించిన రూ.30కోట్లను మింగేసిండ్లు**

**కాళేశ్వర ఆలయ ప్రతిష్టను దిగజార్చుతున్న దుద్దిళ్ల దంపతులు**

**40లక్షల భక్తుల అంచనాతో చిరువ్యాపారులకు నష్టం చేస్తుండ్లు**

**గోదావరి పుష్కరాల్లోనైనా దోపిడి లేకుండా ఈ ప్రాంత ప్రతిష్ట పెంచాలే**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

మహదేవపూర్, మే 31, ప్రభాతవార్త

అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నమని చెప్పుకునే సరస్వతి అంత్య పుష్కరాలు దుద్దిళ్ల కుటుంబానికి ఏటీఎంగా ఉపయోగపడుతున్నాయని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. మహదేవ్ పూర్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం క్షేత్రంలో సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతులు పుష్కర స్నానం ఆచరించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వర క్షేత్రంలో నిర్వహించిన ఆది పుష్కరాల్లో ఏ దోరణి అవలంబించారో అదే దోరణి అంత్యపుష్కరాల్లో అవలంబించారని అన్నారు. ఆది పుష్కరాల్లో ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు ఖర్చు చేసిన దానిని ఆర్టీఐ ద్వారా ఎంత ఖర్చు చేసిండ్లు దేనికి ఖర్చు చేసిండ్లని అడిగితే కనీసం లెక్కలు చూపించడం లేదని, దేవాదాయ శాఖ ఎంత డబ్బు వెచ్చిందని




అడిగితే చూపించకుండా సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ఉన్నాయని వివరాలు చెప్పకూడదంటున్నారన్నారు. ఆలయ ఆస్తులు ఎన్ని ఉన్నయి డబ్బులు ఎంత ఉందన్నది చెప్పకూడదని సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్‌లో ఉంది కానీ చేసిన ఖర్చు చెప్పకూడదని ఎక్కడ లేదన్నారు. ఆడిట్ లేని డబ్బును ఎక్కువగా నొక్కేయవచ్చన్నదే వారి ఆలోచన అని ఆయన అన్నారు. ఈనాడు మంత్రి సతీమణి శైలజారామయ్యర్ దేవాదాయ శాఖ కమీషనర్‌గా ఉండి ఇక్కడ డబ్బు ఏవిధంగా నొక్కేయాలనే ఆలోచనలో ఉన్నట్లుగా కనబడుతుందన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో పాటు అధిక మాసం కావడంతో హిందువులు ఈ మాసంలో పూజలు పుణ్యస్నానాలు చేయరని వారికి తెలుసునని, అయినా రూ.30కోట్లు వెచ్చించి వాటిని పూర్తిగా మింగేసినట్లుగా తాను భావిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ వేసిన టెంట్లు షామియానాలు ఎండోమెంట్ నుంచే పెడుతారని, వాటికి ఆడిట్ ఉండదని అడిగినా చెప్తరన్నారు. అంత్యపుష్కరాలకు 40లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేశారని, గొప్పగా ప్రచారం చేయడంతో చిరు వ్యాపారులు పుష్కరాల్లో ఏదో కొంత ఆదాయం పొందవచ్చని పెద్ద ఎత్తున సామగ్రిని తెచ్చి పెట్టుకున్నారని, కానీ ఇప్పటి వరకు భక్తులు రాక ఐదుశాతం కూడా వ్యాపారం జరుగలేదని తలలు పట్టుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఎవరు కూడా ఆర్థికంగా బలపడకుండా ఆర్థికంగా క్షీణించిపోయే పనులు చేస్తున్నారని ఆయన ఆసహనం వ్యక్తం చేశారు. అంత్య పుష్కరాల్లో వివిపీలకు కల్పించిన సౌకర్యాలు సామాన్యులకు కల్పించలేదని, తెప్పోత్సవం, హారతీ కార్యక్రమాలు చేస్తున్నారని, అయితే ఎవరైనా విఐపీ వస్తున్నారంటే సామాన్యులు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. వీఐపీలపై చూపించిన శ్రద్ధ సామాన్యులకు చూపించకపోవడం వల్ల ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారని, మొదటి రోజే మంథని బస్టాండ్‌లో హైదరాబాద్‌నుంచి వచ్చిన భక్తులకు బస్‌సౌకర్యాలు లేక ఇబ్బంది పడ్డారని ఆయన గుర్తు చేశారు. భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా నోట్లు దండుకోవడానికే కార్యక్రమాలు చేస్తున్నారని, సాయంత్రం వేళలో లైటింగ్ పెట్టి షోపుటప్‌లు చేస్తున్నారని, ఇప్పటి వరకు సరస్వతీ అమ్మవారిపై మండపం పూర్తి చేయలేదని, రోడ్లు పనులు కాలేదన్నారు. బార్యాభర్తలు కాళేశ్వరంను ఏటీఎంలా మార్చుకునివేల కోట్లు ఇక్కడే సంపాదించుకుంటున్నారని, ఓట్లు వస్తే నోట్లు సంచుల కోసం అనేక రకాల దోపిడీలు చేస్తున్నారని ఆరోపించారు. ఆఖరుకు దేవుడి వద్ద కూడా దోచుకుంటూ కాళేశ్వరం ప్రతిష్టను దిగజార్చుతున్నారని ఆయన అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకునే వాళ్లు ఇన్‌ఫర్మేషన్ ఎందుకు ఇవ్వలేదని, తాను స్వయంగా ఆర్టీఐ పెట్టిన జవాబు ఇవ్వడం లేదన్నారు. అయితే వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు రాబోతున్నయని అప్పటికైనా దుద్దిళ్ల దంపతులు దోపిడి ఆపాలని, ప్రజల కోసం ఈ ప్రాంత ప్రతిష్ట, కాళేశ్వర ఆలయ ప్రసిద్ది పెంచడానికి పని చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ మట్టిలో పుట్టి ఈ ప్రాంతంతో సంబంధం ఉంది కనుకనే ఈ ప్రాంతం, ఇక్కడ ఆలయాలు బాగుండాలని అభివృద్ది చెందాలన్న ఆకాంక్షతో ఉన్నామని అన్నారు. 40ఏండ్లు దుద్దిళ్ల కుటుంబానికి అధికారం ఇచ్చామని, ఆలయాలను అభివృద్ది చేయాల్సిన కులంలో పుట్టిన మీరు ఆలయాలను నిర్వీర్యం చేయడం దౌర్భగ్యమన్నారు. వారి వెంట బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ నియోజకవర్గ మహిళా విభాగం ఇంచార్జ్ కేదారి గీత, సౌజన్య రెడ్డి తో పాటు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## క్యూ లైన్లను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ

**ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు**

**గోదావరిలో బోటింగ్ చేస్తూ లోతైన ప్రాంతాలపై ఎస్పీ హెచ్చరికలు**

మహదేవపూర్, మే 31, ప్రభాతవార్త



సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా ఆదివారం కాళేశ్వరానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా, ట్రాఫిక్ ఏర్పాట్లు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన క్యూ లైన్లలోని భక్తులను ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పర్యవేక్షి ంచారు. పుష్కర ఘాట్, త్రివేణి సంగమం వద్ద భక్తుల



రద్దీ అధికంగా ఉండటంతో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ స్వయంగా డ్రోన్ సహాయంతో పరిస్థితిని పర్యవేక్షి ంచి భక్తుల సంఖ్యను అంచనా వేశారు. భక్తుల వాహనాలకు ట్రాఫిక్ సమ స్యలు తలెత్తకుండా ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించారు. అలాగే ఎస్పీ బోటింగ్ నిర్వహించి భక్తులు నదిలో లోతైన ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. భక్తులు సురక్షి తంగా పుష్కర స్నానాలు ఆచరించేలా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ అవసరమైన సూచనలు అందించడం జరిగింది.

## నేడు కాటారంలో ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ

**లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్న మంత్రి, కలెక్టర్**

కాటారం, మే 31, ప్రభాతవార్త

కాటారం డివిజన్ పరిధిలోని పలు మండలాల లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నేడు సోమవారం ఉదయం 9:30 గంటలకు స్థానిక బి.ఎల్.ఎమ్ గార్డెన్‌లో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సమాచార సాంకేతిక (ఐటీ ) శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథులుగా హాజరై, లబ్ధిదారులకు స్వహస్తాలతో మంజూరు పత్రాలను అందజేయనున్నారు. ఈ పంపిణీ కార్యక్రమానికి కాటారం డివిజన్ పరిధిలోని కింది గ్రామ పంచాయతీల లబ్ధిదారులు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు తప్పక హాజరుకావాలని అధికారులు కోరారు. కాటారం, గుంట్రాతపల్లి, విలాసాగర్, గంగారం, జాదరవ్ పేట, నస్తురుపల్లి, చిదివెల్లి, ఆదివారంపేట, ధర్మసాగర్ గ్రామాల వారు సకాలంలో హాజరుకావాలని ఎంపీడీవో పిలుపునిచ్చారు. లబ్ధిదారులు తమకు కేటాయించిన సమయానికి చేరుకుని మంజూరు పత్రాలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధిత గ్రామ పంచాయతీల కార్యదర్శులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు అందరూ ఉదయం 9:30 గంటలకల్లా బి.ఎల్.ఎమ్ గార్డెన్‌కు చేరుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాటారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ ) అద్దూరి బాబు ఒక ప్రకటనలో కోరారు.

## కాళేశ్వరంలో జెన్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్ ప్రత్యేక పూజలు

**సరస్వతి ఘాట్‌లో పుష్కర స్నానం**

**ముక్తీశ్వర స్వామికి మహాభిషేకం**

మహాదేవపూర్, మే 31, ప్రభాతవార్త



సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా తెలంగాణ జెన్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్ కాళేశ్వర క్షేత్రాన్ని సందర్శించారు. ఆదివారం ఆయన కాళేశ్వరంలోని సరస్వతి ఘాట్ వద్ద శాస్త్రోక్తంగా పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం దక్షి ణ గంగగా పిలవబడే గోదావరి నది తీరాన వెలిసిన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న జెన్‌కో సీఎండీకి కాళేశ్వరం దేవస్థానం ఈఓ ఎస్. మహేష్ ఆధ్వర్యంలో అర్చకులు, వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ గర్భగుడిలో కృష్ణ భాస్కర్ శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ శుభానంద దేవి (పార్వతి అమ్మవారు) ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక అర్చనలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆయనకు వేదాశీర్వ చనం అందించారు. ఆలయ అధికారులు స్వామివారి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలను అందజేసి ఆయనను ఘనంగా సన్మానించారు. ఆలయ ఈఓ ఎస్. మహేష్‌తో పాటు దేవస్థాన చైర్మన్ మోహన్ శర్మ, ఆలయ ధర్మకర్తలు, ప్రధాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీలపై వివక్ష చూపితే చట్టపరమైన చర్యలు తప్పవు

**మహాదేవపూర్ గిర్దవార్ జగన్ మోహన్ రెడ్డి**

**కిష్టరావుపేటలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం**

మహాదేవపూర్, మే 31, ప్రభాతవార్త



గ్రామ ప్రజలందరూ సమానత్వంతో మెలిగినప్పుడే ఆదర్శ గ్రామాల నిర్మాణం సాధ్యమవుతుందని మహాదేవపూర్ గిర్దవార్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 10:00 గంటలకు కిష్టరావుపేట గ్రామములో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ...సమాజంలో ఇంకా అక్కడక్కడా కొనసాగుతున్న సామాజిక రుగ్మతలపై ప్రజలు చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. గ్రామములో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ప్రజలపై ఏదేని అంటరానితనం గాని, అస్పృశ్యత గాని, లేదా మరే రకమైన వివక్షత గాని ఉంటే వాటిని వెంటనే అరికట్టాలని సూచించారు. ఇటువంటి వివక్షతలపై గ్రామంలో బహిరంగంగా చర్చించి, వాటి నిర్మూలనకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి వివక్షకు పాల్పడే వారిపై ఎలాంటి చట్ట పరమైన చర్యలు తీసుకుంటారో ఈ సందర్భంగా ఆయన ప్రజలకు వివరించి, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ పాలనా అధికారి, కిష్టరావుపేట సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, వివిధ ప్రజాప్రతినిధులు మరియు కిష్టారావుపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ..తల్లాడ హైస్కూల్లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**34 సంవత్సరాల తరువాత కలయిక**
**ఎండను సైతం లెక్క చేయకుండా హాజరు**
**1.20 లక్షలతో సరస్వతిదేవి విగ్రహం, గ్రిల్స్ ఏర్పాటు..**
**పాత జ్ఞాపకాలను నెమర వేసుకున్న విద్యార్థులు.**

**... తల్లాడ మే 31 ప్రభాతవా**



తల్లాడలోని స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992 93 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకొని ఎక్కడెక్కడో స్థిరపడిన పూర్వ విద్యార్థులందరూ ఒకచోట



కలుసుకొని బాగోగులను అడిగి తెలుసుకుని తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థులందరూ తమ కుటుంబ సమేతంగా తరలివచ్చి చదువుకున్న పాఠశాలకు కలిసివచ్చి అభిప్రాయాలను పంచుకున్నారు ఈ సందర్భంగా హాజరై ఆనందంగా గడిపారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా ఎక్కడెక్కడో స్థిరపడి ఆదివారం తల్లాడ లో నిర్వహించిన సమ్మేళనానికి స్టేజీపై తమ అనుభవాలను ఒకరినొకరు పంచుకున్నారు. ఆనాటి ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి సత్కరించారు. పాఠశాలలో తమకు గుర్తుగా 1.20 లక్షలతో సరస్వతి దేవి విగ్రహాన్ని, గ్రిల్స్ ను ఏర్పాటు చేశారు. విద్యార్థులందరూ నగదు వేసుకొని తమకు గుర్తుగా చదువుల తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో గురువులు వెంకటరెడ్డి, కిషోర్, కృష్ణయ్య, హైమావతి, తిరుపతిరావు, పూర్వ విద్యార్థులు కళ్యాణి మెడికల్ అధినేత వేములపల్లి నరసింహారావు, చిత్తలూరి నరసింహారావు, రాయల సురేష్, రామకృష్ణ, ప్రసాద్, అనుమోలు సర్వేశ్వరరావు, ఉష, కవిత, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు ముసిని బాబుకు తప్పని కోర్టుతిప్పలు - పెండింగ్ కేసుల ఎత్తివేత.. ఉపాధికలించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి





**బచ్చన్నపేట, మే 31 ప్రభాతవార్త :**

తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కట్కూరు గ్రామానికి చెందిన ఉద్యమకారుడు ముసిని బాబు ఇప్పటికీ ఉద్యమ కాలంలో నమోదైన కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసులు ఎత్తివేస్తామని హామీలు వచ్చినప్పటికీ, కొన్ని కేసులు కొనసాగుతుండటంతో కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. విద్యార్థి దశలోనే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ముసిని బాబు, నిరసనలు, అవగాహన కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం కేసుల కారణంగా ఆర్థికభారం, ఉపాధి సమస్యలు ఎదురవుతున్నాయని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. తెలంగాణకోసం పోరాడిన ఉద్యమకారులపై ఉన్న పెండింగ్ కేసులను ఎత్తివేసి, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఈసందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# చెన్నమ్మకు బి.వి. నివాళులు

**తల్లాడ మే 31 ప్రభాతవా ర్త**

కుర్నవల్లి గ్రామంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాతృమూర్తి శీలం చెన్నమ్మ ఇటీవల మరణించారు. ఆమె సంస్మరణ కార్యక్రమంలో ఈరోజు సిపిఎం సభ్యులు బివి రాఘవులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు జిల్లా నాయకులు బండి రమేష్, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, బండి పద్మ మెరుగు రమణ, ఎర్ర శ్రీనివాసరావు మెరుగు సత్యనారాయణ మడుపల్లి గోపాలరావు తాతా భాస్కరరావు, అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, పులి కృష్ణయ్య, కళ్యాణపు కృష్ణయ్య, కట్టా దర్గయ్య, ఐలూరి రామిరెడ్డి, ఐలూరి వెంకట సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల జిల్లా, మండల నాయకులు కూడా హాజరై శీలం చెన్నమ్మకు



నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మరియు రైతులు తమ ప్రాంతంలోని రైతాంగ సమస్యలను బి.వి. రాఘవులు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వాటిని ఓపికగా విని సంబంధిత స్థాయిలో పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# బావిలో పడిన వ్యక్తిని కాపాడ బోయి.. మరో ప్రాణం బలి..





**. వెంకటాపురం ప్రభాతవార్త**

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లోని బిసి మర్రి గూడెం గ్రామం లో బావిలో పడి ఇద్దరు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకొంది. బిసి మర్రి గూడెం గ్రామానికి చెందిన బద్ది రమేష్ 26 సంవత్సరాలు, ప్రమాదవశాత్తు మంచి నీటి బావిలో పడి పోయాడు. కాపాడండి అంటూ గట్టి గా కేకలు వేయడం తో మృతుడైనా బద్ది రమేష్ అనే వ్యక్తి ని కాపాడేందుకు రెగ నర్సింహా రావు 41సంవత్సరాలు అనే వ్యక్తి బావిలోకి దిగాడు. బావి లోతు ఎక్కువ అవడం తో బావి లోపల ఊపిరి అందక ఇద్దరు వ్యక్తులు అక్కడే మృతి చెందారు. బావిలో పడిన వ్యక్తి ని కాపాడబోయి మరో వ్యక్తి కూడా ప్రాణాలు కోల్పోవడంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుము కున్నాయి. స్థానిక పోలీసులు సి ఐ ముత్యం రమేష్, ఎస్సై కె తిరుపతి రావు ఘటన స్థలాన్ని చేరుకొని మృత దేహాలను బయటకు తీసి ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ ఘటన పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# 10 వ రోజుకు చేరిన వీ ఎల్ వో ల సమ్మె

**తల్లాడ మే 31 ప్రభాతవార్త**

వి ఎల్ వో లు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన శాంతియుత ఆందోళన ఆదివారం పదో రోజుకు చేరింది ఈ సందర్భంగా వారు ముఖానికి నలదుస్తులు ధరించి నిరసన తెలిపారు అనంతరం మాట్లాడుతూ తాము తమకు కనీస వేతనం 20000 రూపాయలు ఇవ్వాలని సీసీలుగా పదోన్నతి కల్పించాలని హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని ప్రభుత్వానికి నోటీసులు అందజేసి వేచి చూడగా ఫలితం లేకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితిలో సమ్మెకు దిగగా ప్రభుత్వం నేటి వరకు చర్చలకు పిలవకపోవడం శోచనీయమని జేఏసీ నాయకురాలు ఆరోపించారు ప్రభుత్వం ఇప్పటికైనా ఆందోళన చేస్తున్న తమ సమస్యలపై చర్చకు రావాలని



లేనిపక్షంలో భవిష్యత్తులో జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు

# వివాహిత ఆత్మహత్య.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, మే 31:**

భర్త కాపురానికి తీసుకెళ్లకుండా మానసికంగా వేధించడంతో ఓ వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. బండారుపల్లి గ్రామానికి చెందిన కీర్తి సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమె పెద్ద కుమార్తె అక్షయకు 2021 ఏప్రిల్‌లో దొంగల సింగారం గ్రామానికి చెందిన మాదారం కిరణ్‌తో వివాహం జరిగింది. వీరికి ఓ కుమార్తె ఉంది. వివాహానంతరం భర్త ఆమెను మానసికంగా వేధిస్తూ కాపురానికి తీసుకెళ్లకుండా అవమానించేవాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన అక్షయ శనివారం సాయంత్రం 4.30 గంటల సమయంలో పురుగుల మందు తాగింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 11 గంటల సమయంలో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ములుగు ఎస్సై ఉపేందర్ రావు తెలిపారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన అశోక్ గౌడ్

**ఆలేరు, మే 31 ప్రభాతవార్త :**

ఆలేరు ప్రభుత్వ ఐటీఐలో అసిస్టెంట్ ట్రైనింగ్ అధికారిగా పనిచేస్తున్న సుంకరనేని శ్రీనాథ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులను యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. బీజేపీ పార్టీ తరఫున శ్రీనాథ్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాదూరి అచ్చయ్య, కామిటికారి కృష్ణ, ఏలగల వెంకటేష్, బైరి మహేందర్ గౌడ్, యెలుగాల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవితకు పుస్తకాలు అందజేత

**ఆలేరు, మే 31 (ప్రభాతవార్త):**

తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను ఆలేరుకు చెందిన యువకవి, రచయిత భైరపాక స్వామి ఆదివారం హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భైరపాక స్వామి తాను రచించిన ఖిఖితెలుగు పతాకఖిఖి, ఖిఖితెలంగాణ పల్లెపాటఖిఖి, ఖిఖిఆకలి మంటలుఖిఖి కవితా సంపుటులను కవితకు అందజేశారు. పుస్తకాలను పరిశీలించిన కల్వకుంట్ల కవిత, చిన్న వయస్సులోనే భైరపాక స్వామి సాహిత్య రంగంలో విశేష ప్రతిభ కనబరుస్తూ ప్రముఖ సాహితీవేత్తలతో పోటీపడుతున్నారని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ సాహిత్య గ్రంథాలు ఆయన కలం నుంచి వెలువడాలని ఆకాంక్షిస్తూ, సాహిత్య రంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.

# యోగ శారీరక,మానసిక ఉల్లాసానికి ఔషధం

భువనగిరి రూరల్ మే 31 ప్రభాతవార్త

యోగ గురువు లక్ష్మణ్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఆదివారం భువనగిరి పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల ఆవరణలో యోగ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్,కమిషనర్ కె. చంద్ర ప్రకాష్ రెడ్డి యోగ గురువు లక్ష్మణ్ హాజరై యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగ శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందని, యువతకు ఆసనాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు తమ ఆరోగ్య భద్రత కొరకు తప్పనిసరిగా కొంత సమయం వెచ్చించి యోగ చేసుకోవాలని సూచించారు. ఈ యోగా కార్యక్రమంలో వార్కర్స్ అసోసియేషన్ సభ్యులతోపాటు,, మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు



# మత్స్యకారుల వలకు చిక్కిన 14 కిలోల చేప

బీబీనగర్, మే 31 ప్రభాతవార్త:

మండలంలోని జైనపల్లి పరిధిలోని గుండ్ల చెరువులో అతిపెద్ద చేప మత్స్యకారుల వలకు చిక్కిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. జైనపల్లి గ్రామానికి చెందిన మత్స్యకారులు ఆదివారం గ్రామ పరిధిలోగల గుండ్ల చెరువులో ఆదివారం చేపల పట్టేందుకు వలలువరిచి తీసే సమయంలో మత్స్యకారుల వలకు 14 కిలోల బొచ్చే చేప చిక్కింది. మత్స్యకారులు బయటకు తీసి ఇటీవల కాలంలో ఇంత పెద్ద చేప దొరకడం అరుదు అని మత్స్యకారులు తెలిపారు. అతి పెద్ద చేప దొరకడంతో మత్స్యకారుల్లో ఆనందానికి హద్దులు లేకుండా పోయింది.



# పొగాకు ఉత్పత్తులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

భువనగిరి రూరల్ మే 31 ప్రభాతవార్త

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ కేంద్రంలోని జగదేవపూర్ రోడ్డు కూడలిలో వలువురికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ సహాయ న్యాయవాది ఎస్. రాజశేఖర్ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వీటి వల్ల ప్రాణాంతక ఆరోగ్య సమస్యలు, క్యాన్సర్ ఇతర వ్యాధులతో జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. చట్టం ప్రకారం బహిరంగ ప్రదేశంలో ధూమపానం నిషేధించడమైనదని, మైనర్లకు పొగాకు ఉత్పత్తులు అమ్మటం నేరమని అన్నారు. చట్టాన్ని ముల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# రైతుల హరిగోశ పట్టించుకోని ప్రభుత్వం

**లారీలు రావు, వడ్లు కొనుగోలు చేయక రైతుల హరిగోశ తో పట్టించుకోని ప్రభుత్వం .తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్**

ఆత్మకూరు ఎం మే 31 ప్రభాతవార్త

ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో ఆదివారం రోజున వ్యవసాయ మార్కెట్లో 45 రోజులు అయినా వడ్ల ధాన్యం కుప్పలు పోసి రాత్రిపూట కుప్పల దగ్గర నిద్ర తో రైతులు హరి ఘోష పడుతున్న రైతులను ప్రభుత్వం ఇంతవరకు రైతులను పట్టించుకోకపోవడం పై రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజ్ గౌడ్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్ల ధాన్యం తెచ్చి రైతులు మార్కెట్లోనే ఉంచి కాపలాగా ఉంటున్నామని లారీలు రాక వడ్ల కాంటాలు పెట్టక మార్కెట్లో పడిగాపులు కాస్తూ గోస తీస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం నాలుగైదు రోజులలో వర్షాలు వచ్చే సమయంలో ఇంతవరకు వడ్లు కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారని ఆరోపించారు. సామ సత్తిరెడ్డి, సామా నర్సిరెడ్డి రైతు లు నలభై ఒక్క రోజులుగా మార్కెట్లో కుప్పలు పోసి ఇంతవరకు కొనుగోలు చేయకపోవడంతో రైతుల ఆవేదన చెందుతున్నారు. ఉరుములు, మెరుపులు వడగళ్ల వానకు ఒళ్ళ వడ్లు కొట్టుకపోతాయని భయంతో ఉక్కిరిబిక్కిరితో ఉన్నారని ఆరోపించారు. ఆరుగాలం కష్టం చేసిన రైతులు ప్రభుత్వాలు రైతులపై కనికరం చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం, మిల్లర్ల దోపిడి కొనసాగుతున్న ప్రభుత్వ యం( తాంగం చోద్యం చూస్తున్నారని రైతులు ఆరోపి ంచారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంఘాల నాయకులు వేముల భిక్షం, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు తుమ్మల సత్యనారాయణరెడ్డి ,రచ్చ గోవర్ధన్, రాచమల్ల సత్తయ్య, యాదయ్య , బొడిగె కృష్ణ, పైల యాదయ్య, కోరే చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



# నిజమైన ఉద్యమకారులను గుర్తించాలి

రామన్నపేట, మే 31 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేకే కమిటీ నిజమైన ఉద్యమకారులను గుర్తించాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె చాంద్ అన్నారు. ఆదివారం హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జరిగిన కష్ట కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రామన్నపేట మండల వ్యాప్తంగా ఉన్న నిజమైన ఉద్యమకారులను ఉద్యమకారుల ఫోరం తరఫున గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కే.కే కమిటీకి నివేదిక త్వరలో అందిస్తామని తెలిపారు. నా వెంట ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్, ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఇమామ్, రాష్ట్ర నాయకులు గడ్డం యాదగిరి మండల నాయకులు కొండా మల్లేశం, కైరంకొండ సంతోష్, మధెగల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# దుర్గమ్మ పండుగ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

బీబీనగర్, మే 31 ప్రభాతవార్త:



మండలంలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో ఆదివారం దుర్గమ్మ పండుగ ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. అనంతరం ముత్యాలమ్మ నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సామల ప్రవీణ్ రెడ్డి, గూడూరు మహిపాల్ రెడ్డి, బద్దం వాసుదేవ రెడ్డి, నిఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి శివ కు మాజీ ఎమ్మెల్యే అభినందనలు

బీబీనగర్, మే 31 ప్రభాతవార్త:



మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన భువనగిరి శివ ఇండియన్ ఆర్మీలో ఉద్యోగం సాధించడంతో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆదివారం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కనుక బోయిన గోపాల్ ముదిరాజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు యర్కల భిక్షపతి గౌడ్, వార్డు సభ్యులు కనకబోయిన కిషోర్, నాయకులు కడెం జంగయ్య, కనుకు బోయిన నవీన్ తదితరులు ఉన్నారు.

# దాతల సహకారంతో నీటి వసతి కల్పన

బీబీనగర్, మే 31 ప్రభాతవార్త:



మండలంలోని రాయరావుపేట గ్రామంలో గల కాటమయ్య, ఎల్లమ్మ ఆలయాల వద్ద దాతల సహకారంతో బోర్లు వేయించడం జరిగిందని సర్పంచ్ బొర్ర రమేష్ తెలిపారు. దాత మాజీ ఎంపిటిసి మన్నె బాలరాజ్ సహకారంతో కాటమయ్య, ఎల్లమ్మ ఆలయాల వద్ద భక్తుల సౌకర్యార్థం బోరు బావులు వేయించడం జరిగిందని తెలిపారు. బోరు బావుల్లో దాత మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి సహకారంతో మోటార్లను బిగించడం జరుగుతుందని తెలిపారు. సందర్భంగా మాజీ ఎంపిటిసి మన్నె బాలరాజు మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి లకు సర్పంచ్ బొర్ర రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# పేరుకే మండలం.. పరిపాలన దూరం...

**మల్లంపల్లిలో శాశ్వత భవనాల లేమి..**

**డిప్యూటేషన్ పై అధికారులు....**

**మండల ప్రజల ఇబ్బందులు...**

**ప్రతిపక్ష నేతల ఆగ్రహం.....**



**మల్లంపల్లి, ప్రభాతవార్త:** ములుగు జిల్లాలో మల్లంపల్లి చుట్టుపక్కల ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్ష మేరకు ఏర్పాటైన మల్లంపల్లి మండలం ఇప్పటికీ పూర్తి స్థాయి పరిపాలన రాకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. మండలం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా, ప్రాథమిక ప్రభుత్వ వసతులు, కార్యాలయాలు లేకపోవడం, డిప్యూటేషన్, ఇన్చార్జి అధికారుల పాలనతో ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల గెజిట్ విడుదల అనంతరం ప్రజలకు సులభంగా పరిపాలన అందించేందుకు మండల కేంద్రానికి సమీపంలో ప్రభుత్వ అధికారిక భవనాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ప్రభుత్వ అధికారులు గుర్తించి వివిధ కార్యాలయాలకు కేటాయించిన రెండున్నర సంవత్సరాలు గడిచినా, భవనాల నిర్మాణంపై ఎలాంటి పురోగతి లేకపోవడం స్థానికుల్లో అసంతృప్తి పెంచుతోంది. ప్రస్తుతం తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు డిప్యూటేషన్, తాత్కాలికంగా ఇన్‌చార్జ్ అధికారులతో నడుస్తుండటంతో ప్రజలు ప్రతి చిన్న పనికీ ములుగు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి, పూర్తి స్థాయి ఎంఆర్వో, ఎంపీడీవో కార్యాలయాలు లేకపోవడం మరింత ఇబ్బందులకు దారి తీస్తోంది. భవనాలు లేక ప్రజలకు ఇబ్బందులు – బిఆర్ఎస్ మల్లంపల్లి మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్మల్లంపల్లి మండలం ఏర్పాటును కాంగ్రెస్ ప్రభుత్వం తమ కృషిగా చెప్పుకుంటోంది. కానీ ప్రజలకు అవసరమైన శాశ్వత భవనాలు నిర్మించడం మాత్రం పూర్తిగా విస్మరించింది. రెండున్నర సంవత్సరాలు గడిచినా అధికారిక కార్యాలయాలు లేకపోవడం దురదృష్టకరం. వెంటనే స్పందించి మండలంలో కేంద్రీకృత ప్రభుత్వ భవనాలు ఏర్పాటు చేయాలి. లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతాం. అవసరమైతే మంత్రి క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం. మౌలిక వసతులు లేక మండలంగా ప్రయోజనం లేదు –బిజెపి మల్లంపల్లి మండల అధ్యక్షుడు బై కానిమహేందర్. మల్లంపల్లి మండలం పేరుకే ఉంది. కానీ ప్రజలకు అవసరమైన పరిపాలన, మౌలిక వసతులు అందుబాటులో లేవు. అధికారుల కొరత, శాశ్వత కార్యాలయాల లేమి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం తక్షణమే పూర్తి స్థాయి యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి అన్ని సేవలను ఒకేచోట అందుబాటులోకి తేవాలి. మల్లంపల్లిలో ఇంటిగ్రేటెడ్ భవనం నిర్మాణం చేపట్టాలిమండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు. మల్లంపల్లి మండలం ఏర్పడి చాలా కాలం గడిచినా పూర్తి స్థాయి కార్యాలయాలు ఏర్పాటు కాకపోవడం బాధాకరం. తాత్కాలిక ఏర్పాట్ల కంటే శాశ్వత భవన నిర్మాణం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందే అవకాశం ఉంటుంది. అన్ని శాఖలు ఒకేచోట ఉంటే ప్రజలకు సమయం, ఖర్చు ఆదా అవడంతో పాటు అధికారుల మధ్య సమన్వయం పెరిగి పరిపాలన మరింత వేగవంతం అవుతుంది. మండల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే ఇంటిగ్రేటెడ్ మండల కార్యాలయ భవనం నిర్మాణానికి చర్యలు ప్రారంభించాలని కోరుతున్నాను.

---

## ప్రజా సమస్యల పరిష్కారంలో ఉప సర్పంచ్‌లు ముందంజలో ఉండాలి

**బొట్ల కార్తీక్ (ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు )**

**వాజేడు మండలం ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా మందపాటి సుబ్బరాజు ఎన్నిక.**

ప్రభాత వార్త వాజేడు



వాజేడు మండల ఉప సర్పంచ్ ల ఫోరం సమావేశం ఆదివారం మండల కేంద్రంలోని రైతుకు వేదికలో ఉప సర్పంచ్ ల ఫోరం ములుగు జిల్లా నాయకులు పూనెం రాజేశ్వరి ఆధ్వర్యంలో వాజేడు మండల స్థాయి ఉప సర్పంచ్ ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్ హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఉప సర్పంచ్ లు ముందంజలో ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఉప సర్పంచ్ ల ఐక్యతకు క్షేత్ర స్థాయిలో ఉప సర్పంచ్ ల సంఘం నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ ఈ సందర్భంగా కార్తీక్ పిలుపునిచ్చారు. అనంతరం ఉప సర్పంచ్ ల ఫోరం వాజేడు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .మండల అధ్యక్షుడిగా వాజేడు నాగారం గ్రామ ఉప సర్పంచ్ మందపాటి సుబ్బరాజు ను, మండల ఉపాధ్యక్షుడి గా అయ్యవారి పేట ఉప సర్పంచ్ కాళేశ్వరపు సర్వేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శిగా పుసురు గ్రామ ఉప సర్పంచ్ జనగాం లక్ష్మణ రావు కోశాధికారిగా మురుమూరు గ్రామ ఉప సర్పంచ్ కుంజా సుజాత ని నియమించినట్లు జిల్లా నాయకులు పూనెం రాజేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో వాజేడు మండలంలోని వివిధ గ్రామాల ఉప సర్పంచ్ లు పాల్గొన్నారు.

---

## బ్యాంకు లింకేజీ ద్వారా మహిళా సంఘాలకు రుణాలు

**నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి**

**నల్లగొండ, మే 31, ప్రభాతవార్త :** మహిళల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు ప్రజా పాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నల్లగొండ పట్టణంలోని 1,2,3,4 మరియు 30 డివిజన్ లలో స్థానిక కార్పొరేటర్లతో కలిసి ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహిళలు ఉన్నతంగా ఎదగాలని లక్ష్యంతో ప్రభుత్వం వారిని అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహిళా సంఘాల బలోపేతం కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు. మహిళలకు బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలు ఇస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి బాటలు వేస్తుందని స్పష్టం చేశారు. మహిళలు వీటిని సద్వినియోగం చేసుకొని వారు ఎంచుకున్న రంగంలో రాణించాలని కోరారు. మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలుగుతారని అన్నారు. కుటుంబంలో మహిళ ఆర్థిక బలోపేతం దిశగా బాటలు వేస్తే ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందని, ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని అన్ని డివిజన్లో అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, 1వ డివిజన్ కార్పొరేటర్ ఆలకుంట్ల నాగరాజు, 2వ డివిజన్ కార్పొరేటర్ పెరిక యాదయ్య, 3వ డివిజన్ కార్పొరేటర్ పేర్ల మల్లీశ్వరి, 4 వ డివిజన్ కార్పొరేటర్ రత్నగిరి తారకమ్మ, 31 డివిజన్ కార్పొరేటర్ మారగోయిన్ నవీన్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలి నాగరాజు, పలువురు మాజీ కౌన్సిలర్లు, వార్డు అధికారులు, స్థానిక నేతలు మహిళలు పాల్గొన్నారు 5వ డివిజన్లో చీరల పంపిణి నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని 5వ డివిజన్లో ఆదివారం ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉన్న గణేష్, వార్డు ఆఫీసర్ రాము, ఆర్ పి లు ముంతాజ్ బేగం, జ్యోతి, స్థానిక నాయకులు ఈసారపు నరసింహరాజు, లోడంగి ఉపేందర్ లింగంపల్లి, పిచ్చయ్య, గడ్డం రమేష్, ఏ. అశోక్, యం. రమేష్ తదితరులు పాల్గొన్నారు. 12 డివిజన్లో చీరల పంపిణీ చేసిన కార్పొరేటర్ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని 12 డివిజన్ లో ఇందిరా మహిళా శక్తి కింద స్థానిక మున్సిపల్ కార్పొరేటర్ మామిడి కార్తీక్ మహిళకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ శీరీ సలీం, వార్డ్ ళిశి లు నాయకులు గుండ బోయిన నరసింహ, ఏడుకొండ ప్రసాద్, మహమ్మద్ బషీర్, మంచి కంటి సిద్ధార్థ, పెరిక చిట్టి, మొహమ్మద్ ఖలీల్, రబ్బాని, మహేష్, శివ, అఫన్, ఇస్మాయిల్, కాసిం, శివరాం తదితరులు పాల్గొన్నారు.

---

## ఏటూరునాగారం వార్త

## గురువుల కృషికి ప్రతిఫలం

**: బాసర ట్రిపుల్ ఐటీలో చలవాయి విద్యార్థిని**



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** మండలంలోని చలవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని పూజ ప్రతిష్టాత్మక బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించి పాఠశాల ఖ్యాతిని రాష్ట్రస్థాయికి చాటింది. ఈ సందర్భంగా ఆదివారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థినిని ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు కాటం మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ టి. హరిత హాజరయ్యారు. ఉపాధ్యాయులు సోలిపురం చంద్రారెడ్డి, రమాదేవి, శ్రీనివాసరావు, చాప బాబు, రమణమూర్తి, శంకరయ్య, శ్రీదేవి, సుధాకర్, సారయ్య, అన్నపూర్ణ, పూర్వ విద్యార్థి అవంతిక వెంకటేష్ తదితరులు పాల్గొని పూజను అభినందించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ "విజయం యాదృచ్ఛికం కాదు, కష్టపడి సాధించిన ఫలితం. గురువుల మార్గదర్శకత ఉంటే విజయం అనివార్యం. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా కార్పొరేట్ విద్యార్థులకు దీటుగా రాణించగలరని పూజ నిరూపించింది" అని అన్నారు. పాఠశాల విజయాలు విద్యార్థుల భవిష్యత్తుకు పునాది అని, పూజ విజయం మరికొందరికి స్ఫూర్తినిస్తుందని ప్రధానోపాధ్యాయులు కాటం మల్లారెడ్డి ఆకాంక్షించారు.

---

## వరి కొయ్యల మంట... ఆయిల్ ఫామ్ బూడిద!

**ఇద్దరు రైతులపై కేసు**

**పసర ఎస్ ఐ తాజుద్దీన్**




**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలోని చల్వాయి గ్రామంలో నిర్లక్ష్యం బూడిద కుప్పలు తెచ్చిపెట్టింది. వరి కొయ్యలకు నిప్పు పెట్టిన ఇద్దరు రైతుల తీరుతో పక్కనే ఉన్న ఆయిల్ ఫామ్ తోట పూర్తిగా దగ్ధమైంది. పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ తాజుద్దీన్ తెలిపిన వివరాలు... చల్వాయి గ్రామానికి చెందిన ఎర్రం సారయ్య, చివర రవీందర్‌లు తమ పొలంలో వరి కోతల అనంతరం మిగిలిన కొయ్యలకు నిప్పంటించారు. గాలికి మంటలు అదుపుతప్పి పక్కనే ఉన్న మెరుగు రమేష్‌కు చెందిన ఆయిల్ ఫామ్ తోటలోకి వ్యాపించాయి. మంటల ధాటికి తోటలోని ఆయిల్ ఫామ్ చెట్లతో పాటు డ్రిప్ పైపులు, ఇతర వ్యవసాయ సామాగ్రి పూర్తిగా కాలిపోయాయి. లక్షల్లో నష్టం వాటిల్లిందని బాధిత రైతు రమేష్ వాపోయాడు. రమేష్ ఫిర్యాదు మేరకు ఆదివారం నిందితులైన సారయ్య, రవీందర్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. దర్యాప్తు జరుపుతున్నామన్నారు. పొలాల్లో మిగులు కాల్చడం వల్ల పర్యావరణానికి, పక్క పంటలకు నష్టమని, అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## జూన్ 2న ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ అపాయింటెడ్ డే ప్రకటించాలి

**ఆర్టీసీ జేఏసీ డిమాండ్**

**మే 31, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ,జూన్ 2న రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ అప్పాయింటెడ్ డే ప్రకటించాలని రీజియన్ లోని 9 డిపోలలో ఆర్టీసీ కార్మికులు ఎర్రబాడ్జీలను ధరించి డిమాండ్స్ డే పాటించారు. ఏప్రిల్ 24న జేఏసీ నాయకులతో జరిగిన చర్చలలో రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గ ప్రతినిధులు పలు అంశాలతో పాటు ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఒప్పుకున్నందున, మే రెండవ తారీకు ముఖ్యమంత్రి కూడా ఆర్టీసీ యూనియన్ నాయకుల సమక్షంలో, ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలియం చేస్తామని ప్రకటించినందున జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు అప్పాయింటెడ్ డే ప్రకటించాలని జేఏసీ నాయకులు ఎం. శ్రీనివాస్, సిహెచ్. యాకస్వామి కోరినారు. ఈ కార్యక్రమంలో సిటీ మూడు డిపోల నుండి విసి



కుమార్, బి శంకర్, ఎం. రవీందర్, మందరాజు, కర్ణాకర్, రంగు శ్రీధర్, ఏ మురళి, జనార్ధన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కందిబండలో నీటి ఎద్దడి

**బోరింగ్ మరమ్మతు చేయాలని గ్రామస్తుల విజ్ఞప్తి**

**ఆత్మకూరు, ప్రభాతవార్త మే 31:**

మండలంలోని నీరుకుళ్ళ గ్రామపంచాయతీ పరిధిలోని అమ్లెట్ గ్రామం అయినా కందిబండలో తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది. గ్రామంలో ఉన్న బోరింగ్ పనిచేయకపోవడంతో తాగునీటి సమస్య రోజురోజుకు తీవ్రంగా మారుతోంది. ప్రస్తుతం గ్రామస్తులు గ్రామపంచాయతీ నీటి ట్యాంకుపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అయితే ట్యాంకు ద్వారా సరఫరా అవుతున్న నీరు గ్రామ ప్రజల అవసరాలకు సరిపోకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు



స్పందించి కందిబండలోని బోరింగ్‌ను వెంటనే మరమ్మతు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. వేసవి తీవ్రత ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో తక్షణ చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

**జిల్లా వైద్య శాఖ అధికారి ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్ నుండి ర్యాలీ**

**మే 31, ప్రభాతవార్త , హనుమకొండ టౌన్:**

ధూమపానం మరియు పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ( డి ఎం హెచ్ ఓ ) డాక్టర్ ఏ. అప్పయ్య పిలుపునిచ్చారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్‌లో అవగాహన సదస్సు, వివిధ రకాల పోస్టర్ల ప్రదర్శనతో పాటు హెడ్ పోస్ట్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కులు, సినిమా హాళ్ళు, మార్కెట్లు వంటి బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయడం వల్ల చుట్టూ ఉన్నవారికి కూడా తీవ్ర ఆరోగ్య ప్రమాదం కలుగుతుందని, ఇది ప్రతి ఒక్కరూ గమనించాల్సిన విషయమని తెలిపారు.పోలీస్ శాఖ సహకారంతో నిషేధిత పొగాకు ఉత్పత్తులను విక్రయించే దుకాణాలపై ఆకస్మిక దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసే వారికి సిగరెట్ మరియు ఇతర పొగాకు నియంత్రణ చట్టం ( సి ఓ టి పి ఏ) సెక్షన్ 4 ప్రకారం జరిమానా విధించబడుతుందని తెలిపారు. అలాగే పాఠశాలలు, కళాశాలల్లో యువతకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు విద్యాసంస్థల పరిసరాల్లో 100 గజాల పరిధిలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలను నిరోధించేందుకు సంబంధిత ప్రభుత్వ శాఖలు మరియు కమిటీ




సభ్యుల సహకారంతో చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ధూమపానం మరియు ఇతర పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల ఊపిరితిత్తులు మాత్రమే కాకుండా శరీరంలోని దాదాపు అన్ని అవయవాలపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్, పబ్లిక్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి. రాజిరెడ్డి, హెల్పింగ్ హ్యాండ్ సొసైటీ అడిక్షన్ సెంటర్ నిర్వాహకులు రాము జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి ఎన్సీడీ సోషల్ వర్కర్ నరేష్ సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి ఏఎన్ఎం లు ఆశ కార్యకర్తలు వాకర్స్ మరియు పలువురు సందర్శకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది

# రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

**పోస్టరు ఆవిష్కరణలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**పరకాల మే 31 (ప్రభాత వార్త )**

రోడ్డు ప్రమాదాల నివారణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కోరారు. ఆదివారం హన్మకొండలోని ఆయన నివాసంలో ప్రజా సంక్షేమ వేదిక రూపొందించిన రోడ్డు భద్రతా పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు అనేవి అత్యంత విషాదమైన సంఘటనలని, వీటిని నివారించేందుకు ప్రజల్లో విస్తృత స్థాయిలో ప్రచారం చేయాల్సిన అవసరం వుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావాలని కోరారు.ప్రతి వాహనదారుడు రహదారి నిబంధనలను పాటించి రహదారి ప్రమాదాలు జరగకుండా సహకరించాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని కారణంగా ప్రమాదాలు జరిగి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నాయని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారోలో ప్రయాణించే వారు సీటు బెల్టు తప్పని సరిగా ధరించాలని చెప్పారు. అతి వేగంగా వాహనాలు నడపడం, రాంగ్ రూట్‌లో వెళ్లడం, త్రిబుల్ రైడింగ్ చేయడం ప్రమాదానికి కారణాలు అవుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షుడు మడికొండ రఘుపతి, నాయకులు శనిగరపు శ్రీనివాస్,సి హెచ్ కృష్ణ, ఎస్ సందీప్, సంగు రాజు, మడికొండ ఛత్రపతి, ఏకు అజయ్, బొట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.






## డాక్టర్ పట్టా అందుకున్న నారగాని దివ్య

**సామాన్య కుటుంబం నుంచి వైద్యురాలిగా ఎదిగిన యువతి**

**నడికూడ,మే 31(ప్రభత వార్త)**



: మండల కేంద్రానికి చెందిన నారగాని అనిత-రమేష్ దంపతుల కుమార్తె నారగాని దివ్య వైద్య విద్యను విజయవంతంగా పూర్తిచేసి డాక్టర్ పట్టా అందుకున్నారు. కర్ణాటక రాష్ట్రంలోని శ్రీ సత్యసాయి కాలేజ్ ఆఫ్ హోమియోపతిక్ మెడికల్ సైన్సెస్ అండ్ హాస్పిటల్‌లో హోమియోపతి వైద్య విద్యను అభ్యసించిన ఆమె ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ పట్టాను స్వీకరించారు.సామాన్య మధ్యతరగతి కుటుంబానికి చెందిన తాను కష్టపడి వైద్యురాలిగా ఎదగడం ఆనందంగా ఉందని దివ్య తెలిపారు. భవిష్యత్తులో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. దివ్య డాక్టర్ పట్టా పొందిన సందర్భంగా గ్రామస్తులు, బంధుమిత్రులు ఆమెను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇ.హెచ్.ఎస్. పేరుతో పెన్షన్ లో అప్రకటిత కోత సరికాదు.

**రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కందుకూరి దేవదాసు**

**మే 31 , ప్రభాతవార్త , హనుమకొండ టౌన్**



:ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య పథకానికి సంబంధించి విధివిధానాలు ఖరారు కాకముందే, జీవో విడుదల చేయకముందే ప్రభుత్వ ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల మే నెల వేతనం నుంచి బేసిక్ పే లో 1.5 శాతం కోత విధించడం సరికాదని, కట్ చేసిన వేతనం వెంటనే ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కందుకూరి దేవదాసు డిమాండ్ చేశారు. ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య పథక అమలుకు సంబంధించి ఎంప్లాయ్ హెల్త్ కేర్ ట్రస్ట్ సమావేశమై విధివిధానాలు ఖరారు చేయకుండానే, వైద్య చికిత్స అందించే ఆసుపత్రుల లిస్టు ప్రకటించకుండానే, అందించే వైద్య సేవల గురించి స్పష్టత ఇవ్వకుండానే, భార్యాభర్తలు, పెన్షనర్ల వేతనాలు, పెన్షన్ నుండి మినహాయింపులు ఎలా చేయాలో ప్రకటించకుండానే, ఎవరిని సంప్రదించకుండానే, ఆర్థిక శాఖ అత్యుత్సాహంతో మే నెల వేతనం, పెన్షన్లలో కోత విధించడం సరికాదన్నారు. ఈనెల 31వ తేదీ వరకు హెల్త్ కార్డుల సమాచారాము ఆన్లైన్లో నమోదు చేయాలని, రోజుకో సవరణతో గందరగోళం సృష్టిస్తూనే, ఇలా ఉన్నట్లుండి వేతన, పెన్షన్ల కోతను విధించడం ద్వారా ఉపాధ్యాయ, ఉద్యోగులు, పెన్షనర్లు ఆందోళనకు గురవుతున్నారన్నారు. కావున ఉద్యోగుల ఆరోగ్య పథకం విషయమై స్పష్టమైన విధివిధానాలు, మార్గదర్శకాలు ప్రకటించేంతవరకు ఉద్యోగుల వేతనాల్లో కోత విధించరాదని, కోత విధించిన మొత్తాన్ని వెంటనే వారి యొక్క ఖాతాల్లో జమ చేయాలని కోరారు

# సకాలంలో ధాన్యం కొనుగోలు పూర్తవ్వాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి

వరంగల్, మే 31 ప్రభాతవార్త

నైరుతి రుతుపవనాల రాక నేపథ్యంలో రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యాన్ని గడువులోగా పూర్తిగా సేకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఆదివారం ఖానాపూర్ మండలంలోని మనుబోతుల తండా, పెద్దమ్మగడ్డ తండా, ఖానాపూర్ మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ పురోగతి, రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలు, హమాలీల అందుబాటు తదితర అంశాలపై ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులతో మాట్లాడిన కలెక్టర్, ధాన్యం కొనుగోలులో



ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. హమాలీల కొరత ఉందని రైతులు చెప్పడంతో కొనుగోలు పూర్తయిన కేంద్రాల నుంచి హమాలీలను అవసరమైన కేంద్రాలకు తరలించి సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రైతులకు పంట అవశేషాల కాల్చివేత వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల భూసారం తగ్గిపోవడంతో పాటు నేలలోని సూక్ష్మ జీవులు నశించి భూమి సారవంతత దెబ్బతింటుందని తెలిపారు. దీని ప్రభావం భవిష్యత్తులో పంట దిగుబడులపై పడుతుందని, రైతులు పంట అవశేషాలను కాల్చకుండా ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. రైతుల ప్రయోజనాలకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. ఈ సందర్భనలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి, సంబంధిత శాఖల అధికారులు, రైతుల ఉన్నారు.

వరంగల్ వార్త

## మెట్లభావి ధన మైసమ్మ ఆలయానికి విరాళం

వరంగల్ మే 31 ప్రభాతవార్త



మెట్లభావి ధన మైసమ్మ దేవాలయం తృతీయ వార్షికోత్సవ కార్యక్రమంకు భక్తులు విరివిగా విరాళాలు అందిస్తున్నారు. అందులో భాగంగా తిరుమల రమేష్ కళావతి దంపతులు మైక్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ లైటింగ్, ఎంట్రెన్స్ లైటింగ్ ఆర్చీల ఏర్పాటుకు నగదు 50,116 రూపాయలు ఇచ్చారు. ధన మైసమ్మ దేవాలయం, మెట్లబావి, శివనగర్. ఆలయాన్ని స్థాపించి మూడు సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా తృతీయ వార్షికోత్సవ కార్యక్రమాలను తేదీ 20062026, 21062026 తేదీలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు తోట బాబన్న దాతలకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ సందర్బంగా అధ్యక్షులు మాట్లాడుతూ అమ్మవారు రమేష్ కళావతి దంపతులకు కోరిన కోరికలు తీర్చినందుకు తృతీయ వార్షికోత్సవ కర పత్రికను చూసి వెంటనే కార్యక్రమానికి మైక్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ లైటింగ్స్, ఎంట్రన్స్ లైటింగ్ ఆర్చ్ లు ఏర్పాటు చేయుటకు ముందుకు వచ్చారాని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు భక్తులపై వారి కుటుంబాలపై ఉండి అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్ల సంతోషంగా జీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## 2010,11 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వర్ధన్నపేట/మే 31 ప్రభాత వార్త



15 ఏళ్ల తర్వాత మిత్రులంతా ఒకే వేదికపై కలిశారు. వర్ధన్నపేట మండలంలోని విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో ఆదివారం 2010-11 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. నాటి పాఠశాల జ్ఞాపకాలను, అల్లరిని నెమరువేసుకుంటూ మిత్రులు భావోద్వేగానికి లోనయ్యారు. పాఠశాల అభివృద్ధికి, తోటి మిత్రులకు అవసరమైన సాయం అందించేందుకు ప్రతి ఏటా కలుసుకోవాలని వారు తీర్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, 201011 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## నీరుకుల్లా క్రాస్ ఇళ్ల స్థలాలపై కన్నేసిన బడాబాబులు..?

ఆత్మకూరు, మే 23 (ప్రభాతవార్త):

ఆత్మకూరు మండలంలోని నీరుకుల్లా క్రాస్ వద్ద ప్రతిపాదిత ఇళ్ల స్థలాల కేటాయింపు వ్యవహారం వివాదాస్పదంగా మారుతోంది. అసలైన నిరుపేదలను పక్కనపెట్టి అర్హత లేని వారికి స్థలాలు కేటాయించే ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆత్మకూరు ఎమ్మార్వో జగన్మోహన్ రెడ్డికి వినతిపత్రం అందజేసి తమ అభ్యంతరాలను తెలియజేశారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నోటీసు బోర్డుకు స్పందిస్తూ, అర్హుల జాబితాను బహిర్గతం చేసి పూర్తి పారదర్శకతతో స్థలాల కేటాయింపు చేపట్టాలని కోరారు. కొంతమంది పలుకుబడి కలిగిన వ్యక్తుల ఒత్తిళ్లతో నిజమైన పేదలకు అన్యాయం జరిగే పరిస్థితి ఉందని గ్రామస్తులు ఆరోపించారు. క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన నిరుపేద కుటుంబాలకే ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.



## బీఆర్ఎస్ హయాంలోనే విలీన గ్రామాల అభివృద్ధి

### కాంగ్రెస్‌కు ప్రచారం తప్ప పని లేదు..!

### పాత పనులకు కొత్త శిలాఫలకాలు వేస్తూ మోసం

### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల మే 31 (ప్రభాత వార్త )



బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విలీన గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులను తమ ఖాతాలో వేసుకునేందుకు కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని, పాత పనులకు కొత్త శిలాఫలకాలు వేయడం తప్ప ప్రస్తుత ఎమ్మెల్యే సాధించింది ఏమీలేదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఘాటుగా విమర్శించారు. ఆదివారం పరకాల నియోజకవర్గ పరిధిలోని మొగిలిచెర్ల, గోపాలరెడ్డి నగర్, రెడ్డిపాలెం గ్రామాల్లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలోనే మొగిలిచెర్ల గ్రామానికి సొసైటీ గోదాం, బ్యాంకు, రోడ్లు, సైడ్ కాలువలు, అనుసంధాన రహదారులు వంటి అనేక అభివృద్ధి పనులు జరిగాయని గుర్తుచేశారు. గోపాలరెడ్డి నగర్ ప్రజలకు ఇండ్ల పట్టాలు అందించిన ఘనత కూడా బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విలీన గ్రామాల అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరైన పనులకే శంకుస్థాపనలు చేస్తూ ప్రచార ఆర్భాటం చేస్తున్నారని, కొత్తగా ఒక్క అభివృద్ధి కార్యక్రమాన్నైనా చూపించాలని సవాల్ విసిరారు. రైతులకు అవసరమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా మంజూరు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిరక్ష ్యంగా వ్యవహరించిందని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుంచాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామాల్లో ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని సూచించారు. త్వరలో చేపట్టనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసి, గ్రామ, బూత్ స్థాయి కమిటీలను బలోపేతం చేయాలని కోరారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకే గుర్తింపు, ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఓటును కాపాడేందుకు కృషి చేయాలని చల్లా ధర్మారెడ్డి సూచించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## సమీకృత జిల్లా కార్యాలయం పనులు త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి

వరంగల్ సిటి మే31 ప్రభాతవార్త

సమీకృత జిల్లా కార్యాలయం పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఓ సిటీ లో నిర్మాణం లో ఉన్నా జిల్లా సమీకృత కార్యాలయ సముదాయాన్ని సందర్శించారు. ఈ సందర్శనకు వరంగల్ తహసీల్దార్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ తదితరులు కలెక్టర్ తో పాటు పాల్గొన్నారు. అనంతరం సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని, త్వరలో అందుబాటులోకి రానున్న సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయంలో మొక్కలు, అందమైన పూల చెట్లను నాటడం ద్వారా ఇంకా సుందరీకరణగా తీర్చిదిద్దాలన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**- ధాన్యం తరలింపును వేగవంతం చేయాలి**

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ధాన్యం తరలింపును వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా కేంద్ర నిర్వాహకులను అదేశించారు. ఆదివారం జనగామ మండలంలోని అడవికేశవాపూర్, ఎర్రగొల్లపహాడ్, షామీర్‌పేట్, వడ్లకొండ, గానుగుపహాడ్, వెంకిర్యాల, అలాగే నర్మెట్ట మండలంలోని వెల్దండ, అమ్మాపూర్, హన్మంతాపూర్, అదేవిధంగా తరిగొప్పుల మండలంలోని పోతారం, సోలిపూర్, తరిగొప్పుల గ్రామపంచాయతీల పరిధిలోగల ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా క్షేత్రస్థాయిలో



పర్యటించి, సందర్శించి, ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియ, ధాన్యంనిల్వలు, రవాణా ఏర్పాట్లు, రైతులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించి, కేంద్ర నిర్వాహకులకు పలుసూచనలు చేశారు. రైతులు ఎంతోశ్రమించి పండించిన వరిధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చిన వెంటనే ఎటువంటి ఆలస్యం లేకుండా తూకంవేసి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలవద్ద ధాన్యంఎక్కువ రోజులు నిల్వఉండకుండా సకాలంలో మిల్లులకు



తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అకాలవర్షాలు ఉన్నందున కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ప్రత్యేక అప్రమత్తతతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలుచేసిన ధాన్యం బస్తాలను టార్పాలిన్లతో పూర్తిగాకప్పి భద్రపరచాలని ఆదేశించారు. రైతులసంక్షేమమే ధ్యేయంగా, రైతు ప్రయోజనాల పరిరక్షణే ప్రధానబాధ్యత అని కలెక్టర్ స్పష్టంచేస్తూ, ప్రతి రైతుకు అండగా ఉంటామని భరోసాఇచ్చారు.

# పోలీస్ వర్సెస్ జర్నలిస్ట్ క్రికెట్ మ్యాచ్..

**- విన్నర్‌గా పోలీస్ టీం.. రన్నర్‌గా జర్నలిస్ట్ టీం**

**- స్టేడియం నిర్మాణానికి కృషిచేస్తాం**

**- మున్సిపల్ చైర్‌పర్సన్ బాలమణి**

జనగామ టౌన్, మే 31 ప్రభాతవార్త :

దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి" అని జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ పేర్కొన్నారు. జనగామ సీజన్-2 క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా ఆదివారం పోలీస్ జట్టు, జర్నలిస్టుల జట్లమధ్య నిర్వహించిన స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వాన్ని



పెంపొందిస్తాయని తెలిపారు. నేటి యువత గంజాయి, ఇతర మత్తుపదార్థాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తల్లి దండ్రుల ఆశయాలకు అనుగుణంగా జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.

**- స్టేడియం కోసం ప్రయత్నం..:**

జనగామ పట్టణంలో క్రీడాకారులకు సరైన మౌళికవసతులు కల్పించేందుకు ప్రత్యేక స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి తెలిపారు. జిల్లా కలెక్టర్‌తో చర్చించి ప్రభుత్వభూమి కేటాయింపుతో స్టేడియం నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీఇచ్చారు.

**- ఉత్కంఠగా మ్యాచ్..:**

పోలీసులు - జర్నలిస్టుల మధ్య జరిగిన ఈ ఫ్రెండ్లీమ్యాచ్ క్రీడాస్ఫూర్తిని ప్రతిబింబించింది. ప్రేక్షకుల హర్షధ్వానాల మధ్య సాగిన పోటీలో పోలీస్‌జట్టు విజయం సాధించింది. అనంతరం విజేతలకు డీసీపీ రాజమహేంద్రనాయక్ బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో సి.ఐ. సత్యనారాయణరెడ్డి, ఎస్ఐ రతీష్ కౌన్సిలర్లు మారబోయిన పాండు, రజిని, భాస్కర్ పలువురు జర్నలిస్టులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి విడనాడాలి

**- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య**

రఘునాథపల్లి, మే 31 ప్రభాతవార్త :

రైతులు పండించిన వరిధాన్యాన్ని తక్షణమే కొనుగోలుచేసి రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌నేతల ఇండ్లముట్టడి కార్యక్రమం చేపడతామని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య హెచ్చరించారు. ఆదివారం రఘునాథపల్లి మండలంలోని అశ్వరావుపల్లి, వెల్ది గ్రామాలలోని ఐకెపి సెంటర్‌ను సందర్శించిన డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ రైతులు పండించిన పంటలు వెంటనే కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ మొండివైఖరిని వీడాలన్నారు. ధాన్యంకొనుగోలు కేంద్రాలు ప్రారంభించి సుమారు రెండునెలలు కావస్తున్నా అయినప్పటికీ ఇప్పటివరకు కనీసం సగంవడ్లు కొనుగోలు చేయని వైనం ఏర్పడిందని, ఒకవైపు గన్నిబ్యాగుల కొరత, మరోవైపు మౌళిక సదుపాయాలు కల్పించకపోవడం వడ్లు ట్రాన్స్పోర్ట్ చేయకపోవడంతో రైతులు విసిగి వేసారి పోతున్నారన్నారు. 90లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యంకొనుగోలు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 30లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారన్నారు. ప్రభుత్వం చెప్పినట్లుగా మే 31వ తేదీ వరకు ధాన్యంమొత్తం కొనుగోలు చేయాలి కానీ ఇప్పటివరకు ధాన్యం ఐకెపి సెంటర్లలోనే మగ్గుతుందన్నారు.

**- ధాన్యం కొనుగోలుపై కాంగ్రెస్ ప్రభుత్వానికి డెడ్‌లైన్..:**

ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యధోరణిపట్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య జూన్ 1వతేదీ నుండి బిఆర్ఎస్ పార్టీ



ఆధ్వర్యంలో రైతులను కలుపుకొని ధర్నాలు, రాస్తారోకోలు చేస్తుందని ఈసందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపిపి ఎర్రోళ్ల కుమార్ గౌడ్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, మాజీ సర్పంచ్, మండల అధ్యక్షుడు పెండ్లి మల్లారెడ్డి, జిల్లా నాయకులు గూడ కిరణ్, కొర్ర రాజేందర్‌నాయక్, వెల్ది ఉపసర్పంచ్ ఎడ్ల బాలరాజు, నాయకులు గోనె మల్లారెడ్డి, పెండ్లి భూపాల్‌రెడ్డి, ఆంజనేయులు, శ్రీకాంత్, కృష్ణ, భూక్యరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ అఫ్జల్‌కు ఉద్యోగ విరమణ సన్మానం

జనగామ, మే 31 ప్రభాతవార్త :

జనగామ ధర్మకంచలోని ప్రభుత్వజూనియర్ కళాశాలలో ఆదివారం మహమ్మద్ అఫ్జల్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి . కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని అఫ్జల్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపాల్ పావనికుమారి మాట్లాడుతూ మహమ్మద్ అఫ్జల్ గత 36సంవత్సరాలుగా ఒకేషనల్ లెక్చరర్ (ఆటోమొబైల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నీషియన్)గా సేవలందించి అనేకమంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలువేసారని పేర్కొ న్నారు. విధినిర్వహణలో క్రమశిక్షణ, అంకితభా వంతో పనిచేసిన ఆయన కొంతకాలం ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. ఇంటర్మీడియట్‌విద్యాశాఖలో వివిధ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి అధికారుల ప్రశంసలు పొందినట్లు పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజ ప్రక్రియేనని, పదవీ విరమణ అనంతరం కూడా అఫ్జల్ ఆరోగ్యంగా, ఆనందంగా, ప్రశాంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్టాఫ్‌సెక్రటరీ వై.శ్రీకాంత్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మరిపెల్ల రవిప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ వరూధిని, కాపర్తి శ్రీనివాస్, సేవా, నాగేందర్, నీతా పాల్గొన్నారు.



# జనగామ వార్త



## ధాన్యం తరలింపు వేగవంతం చేయాలి



తరిగొప్పుల, మే 31 ప్రభాతవార్త :

ధాన్యం తరలింపును వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా వరిధాన్య కేంద్రనిర్వాహకులను అదేశించారు. ఆదివారం మండలంలోని పోతారం, సోలిపూర్, తరిగొప్పుల గ్రామపంచాయతీల పరిధిలోగల ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యంకొనుగోలు కేంద్రాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి, సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొనుగోలుప్రక్రియ, ధాన్యంనిల్వలు, రవాణా ఏర్పాట్లు, రైతులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించి, కేంద్రనిర్వాహకులకు పలుసూచనలు చేశారు. రైతులు ఎంతో శ్రమించి పండించిన వరిధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చిన వెంటనే ఎటువంటి ఆలస్యంలేకుండా తూకంవేసి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలవద్ద ధాన్యంఎక్కువ రోజులు నిల్వఉండకుండా సకాలంలో మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అకాల వర్షాలు ఉన్నందున కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ప్రత్యేక అప్రమత్తతతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యంబస్తాలను టార్పాలిన్లతో పూర్తిగా కప్పి భద్రపరచాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లను నిర్దేశిత గడువులోగాపూర్తి చేసి, ప్రతీరైతుకు సకాలంలో లబ్ధిచేకూరేలా చూడాలన్నారు. రైతు సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా, ప్రతీగింజ సజావుగా కొనుగోలు చేసేలా అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టంచేశారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రఘునాథపల్లి, మే 31 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలంలోని కోమల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1998-99 సంవత్సరంలో పదోతరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఏర్పాటుచేసిన సమావేశంలో ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు హాజరై విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు పాదాభివందనం చేసి శాలువాలతో సత్కరించారు. పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకుని ఆనందంలో మునిగి తేలి ఆడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెండ్లి సత్తిరెడ్డి, ఉపేందర్, వెంకటేశ్వర్లు, విద్యార్థులు మేకల మురళి, నరేష్ బాబు, తాళ్లపల్లి కృష్ణ, లక్ష్మణాచారి, చంద్రమౌళి, రవి, శ్రీనివాస్, నర్మదా, మమత, జ్యోతి, రజిత, కనకలక్ష్మి, జయ, శైలజ పూర్వవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్లు తరలింపునకు అధికారులు చర్యలు తీసుకోవాలి

**నల్లబెల్లి, మే 31, ప్రభాతవార్త**

మండలంలోని రాంపూర్ ఐకెపి సెంటర్లో మిగిలి ఉన్న సుమారు 20 మంది రైతుల వరి ధాన్యాన్ని తక్షణమే తరలించడానికి అధికారులు చర్య తీసుకోవాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి అన్నారు. సిపిఐ మండల కార్యదర్శి బట్టు సాంబయ్య రైతు సంఘం మండల కార్యదర్శి మామిళ్ల పెద్ద ఐలయ్య, మండల నాయకులు పరికి కోర్నేలుతో కలిసి రాంపూర్ ఐకెపి సెంటర్ లో ధాన్యాన్ని ఆదివారం పరిశీలించారు. కాంటాలైనప్పటికీ కొన్ని వారాలుగా ఐకెపి సెంటర్ లోనే సుమారు 34 లారీలకు సరిపడా ఉన్న వరి ధాన్యాన్ని రాజుపేట దగ్గరలో ఉన్న హేమాత రైస్ మిల్లు శనిగరం దగ్గర ఉన్న భార్గవి రైస్ మిల్లులు వరి ధాన్యాన్ని నిలువ చేసుకోవడానికి స్థలం లేదనే కారణంతో దిగుమతి చేసుకోవడం లేదని అందువలన దాన్యాన్ని లారీలలోకి ఎత్తడం లేదని రైతులు సిపిఐ బృందం దగ్గర తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రెండు మిల్లులకే వరి ధాన్యం కొనడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు



అయినప్పటికీ హరికృష్ణ రైస్ మిల్లుకు తమ సెంటర్ నుంచి ఐదు లారీల ధాన్యాన్ని పంపించినట్టు ఐకెపి సెంటర్ నిర్వాహకులు చెప్పారన్నారు. హరికృష్ణ రైస్ మిల్లుకు లేదా ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించి తక్షణమే ధాన్యం నిలువ చేసుకోవడానికి అనుమతినిస్తూ ఐకెపి సెంటర్ లో మిగిలి ఉన్న వరి ధాన్యాన్ని వీలైనంత త్వరలో తరలించేందుకు ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. వాతావరణంలో మార్పులు వస్తున్నందున గాలులు వర్షం పడితే రైతుల ధాన్యం తడిచిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఆవాల సంపత్ రావు బొజ్జ కవిత వలి భాష ,జి సంపత్ రావు పురం స్వామి యస్ శ్రీనివాసరావు ,కర్మిడ్ల అంతయ్య ఎం మాధవరావు గుండు కే సోమన్న గ్రామ ఐక్య సంఘం నిర్వాహకులు బచ్చు మణమ్మ చింతల స్వరూప, ఆవాల సరోజన, పొనుగోటి సమ్మక్కతదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయ శక్తి బిజెపియే

## -గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి

**నల్లబెల్లి, మే 31, ప్రభాతవార్త**

రాష్ట్రంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయశక్తి బీజేపీయేనని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అధ్యక్షతన ముచ్చింపుల గ్రామ పార్టీ అధ్యక్షులు ధర్మారం క్రాంతికుమార్ ఆధ్వర్యంలో రాణా ప్రతాప్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కక్కెర్ల సురేష్‌తో



పాటు కొత్తపెల్లి మధుకర్, శీలం ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నడిగొట్టు దర్మేందర్ బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీకూడా పూర్తి స్థాయిలో అమలు చెయ్యకుండా మోసం చేశాయన్నారు. నియోజకవర్గంలో పటిష్టమైన నాయకత్వం పట్ల విశ్వాసంతో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు బీజేపీ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి గౌడ్, సింగిరెడ్డి యాదగిరి, మండల నాయకులు వల్లే పర్వాతలు, కక్కెర్ల సమయ్య, బత్తిని మల్లికార్జున్, ములుక రాజేష్, మార్తా రవీందర్, సుమన్ పాల్గొన్నారు.

# నర్సంపేటలో ఉర్సు మహోత్సవం

**నర్సంపేట, మే 31, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద గల హజ్రత్ సయ్యద్ జమాలే బహార్ బాబా (రహ్మతుల్లాహి అలైహి) వారి వార్షిక ఉర్సు మహోత్సవం 28, 29 తేదీలలో ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మే 28వ తేదీ గురువారం సాయంత్రం మగ్రిబ్ నమాజ్ అనంతరం సందల్ కార్యక్రమం ప్రారంబమై భక్తుల సమక్షంలో ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సందల్ ఊరేగింపు శాంతియుతంగా నిర్వహించారు. మే 29న శుక్రవారం రాత్రి 7:30 గంటలకు ఫాతిహా ఖానీ నిర్వహించారు. అనంతరం రాత్రి 8:00 గంటలకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసి, పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులకు ప్రసాదం అందించారు. రాత్రి 8:30 గంటలకు ప్రసిద్ధ మోలానా షాహిద్ రజా, రయాన్ రజా ద్వారా బయాన్ కార్యక్రమం నిర్వహించారు. రాత్రి 9:00 గంటలకు ఖవ్వాలి కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులను అలరించింది. ఈ ఉర్సు మహోత్సవంలో నర్సంపేట, పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం మొత్తం శాంతియుతంగా, క్రమశిక్షణతో సాగినది. ఈ సందర్భంగా సహకరించిన దాతలు, స్వచ్ఛంద సేవకులు, పోలీసు శాఖ, మీడియా ప్రతినిధులకు జమాలే బహార్ దర్గా కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్గా అధ్యక్షులు



మహమ్మద్ అహ్మద్, గౌరవ అధ్యక్షులు మహమ్మద్ అఫ్జల్, ముర్షద్, హాజీ పాషా, జామే మస్జిద్ కమిటీ అధ్యక్షులు మీర్జా మసూద్ అలీ బెగ్, 17వ వార్డ్ కౌన్సిలర్ సలావుద్దీన్ అయ్యుబ్ ఖాన్, ఖలీల్, జలీల్, మాజిద్, వజీర్, రబ్బాని, యాకుబ్, రషీద్, సలీం, రియాజ్, ఖాదర్, ఖాసీం, అఫ్జల్, సర్వర్, ముస్తాక్, అఖిల్, జాహెద్, హాఫీజ్ ,ఆఫ్రోజ్, మున్ను, వజూ, ఇమ్రాన్, జానీ, సమీర్, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రానికి తనిఖీ చేసిన కలెక్టర్

## -జిల్లా కలెక్టర్ సత్యశారద

**ఖానాపురం, మే 31, ప్రభాతవార్త**

వరి ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. ఆదివారం మండలంలోని మనుబోతులగడ్డ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతుల నుండి ధాన్యం సేకరిస్తున్న తీరు, తేమ శాతం, తూకం, చెల్లింపుల ప్రక్రియ, రికార్డుల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులతో మాట్లాడి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

రైతులు కలెక్టర్‌కి లారీలు రావడంలేదని, లారీలు ఎవరికి డబ్బులు ఇస్తే వారికి పంపిస్తున్నారని, ఒక బస్తాకు 43 కేజీలుగా మిల్లర్లు తీసుకుంటున్నారని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా ధాన్యం కొనుగోలు చేయాలని, బస్తాలకు తక్షణమే బిల్లులు చెల్లించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో మౌలిక సదుపాయాలు, తాగునీరు, నీడ సదుపాయం కల్పించాలని సూచించారు. తప్పుడు ధాన్యం, దళారుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ జరగాలని కలెక్టర్ స్పష్టం



చేశారు. రైతులకు మద్దతు ధర పూర్తిగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్, మార్కెటింగ్ శాఖ అధికారులు, సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్ యాదవ్, రైతులు వల్లెపు సోమయ్య బోదాసు ఐలయ్య మారబోయిన రాములు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ఎస్ఐఆర్‌పై అవగాహన కార్యక్రమం



**నర్సంపేట, మే 31, ప్రభాతవార్త**

రాష్ట్రంలో జూన్ 25 నుంచి చేపట్టబోయే ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ పట్ల పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని ఏ ఒక్క పౌరుడు తన ఓటు హక్కును కోల్పోకుండా చూడాలని తెలంగాణ జన సమితి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ పిలుపునిచ్చారు. ఆదివారం నర్సంపేట ముస్లిం షాది ఖానా లో అవగాహన కార్యక్రమాన్ని జమా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ ఇన్స్పెక్టర్ సూపర్వైజర్ వార్డుల వారిగా పాల్గొని ఎస్ఐఆర్లో భాగంగా మ్యాపింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 2002 లో ఓటర్ లిస్టులో పేర్లను చూసుకొని మ్యాపింగ్ నిర్వహించారు. 2002లో పేర్లు లేని వారికి తల్లిదండ్రుల పేర్ల తో మ్యాపింగ్ జరిపిస్తూ ప్రజలకు భరోసా కల్పించారు. జూన్ 25 నుంచి ఇంటింటా తిరిగి సర్వే జరుపుతారన్నారు. ఈ కార్యక్రమంలో జామా మజీద్ కమిటీ అధ్యక్షులు మీర్జా మసూద్ అలీబేగ్, ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా, రీయాజ్ కమిటీ సభ్యులు స్థానిక కౌన్సిలర్ సలావుద్దీన్ అయ్యూబ్, సూపర్వైజర్ ఆర్ఐ యూసుఫ్, అలీబిఎల్ఓ లు కాసాని పద్మ, రామగిరి మాధవి, రమ, చైతన్య, అనురాధ, నాయిని సతీష్, సునీత తదితర పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



**దుగ్గొండి, మే 31, ప్రభాతవ్తా**

మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన పేండం యశోద ఏడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం గ్రామ సర్పంచ్ పెండ్యాల రాజు వారి కుటుంబాన్ని పరామర్శించారు. కుమారుడైన రాజేందర్‌కి సర్పంచ్ పెండ్యాల రాజు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. వీరితోపాటు ఉప సర్పంచ్ నాగరబోయిన కట్టయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు జంగ రంగారెడ్డి, మండల పార్టీ కార్యదర్శి నర్ర రమణారెడ్డి, మాజీ సర్పంచ్ నాతి వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు ఓరుగంటి అశోక్, కటకం సతీష్, బండారి స్వప్న రమేష్, బలబద్ర రమేష్, గుడిపల్లి తిరుపతి రెడ్డి, పుచ్చకాయల శ్రీనివాస్ రెడ్డి, పుట్టపాక భాస్కర్, వడ్డేపల్లి మల్లయ్య తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**చెన్నారావుపేట, మే 31, ప్రభాతవార్త**



మండలంలోని జల్లి గ్రామంలో మృతురాలి కుటుంబాన్ని మాజీ ఎంపిపి మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ పరామర్శించారు. గ్రామానికి చెందిన రాసమల్ల లచ్చుమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ ఎంపిపి ఆమె మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట గ్రామ సర్పంచ్ యాట సుధాకర్, ఉపసర్పంచ్ మేర్గు బాబు, బిఆర్ఎస్ నాయకులు బందం భాస్కర్, మేర్గు సంపత్, కొర్ర మోహన్, సముద్రాల బిక్షపతి తదితరులు ఉన్నారు.

# పుష్కర స్నానం ఆచరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మక్కన్ సింగ్

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రముఖులు**

**ఘనంగా స్వాగతం పలికిన అర్చకులు, అధికారులు**

కాళేశ్వరం(పలిమెల), మే 31, ప్రభాతవార్త

గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల పవిత్ర త్రివేణి సంగమ క్షేత్రంలో తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాకూర్ పుష్కర స్నానాలు ఆచరించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పవిత్ర క్షేత్రానికి చేరుకున్న మంత్రి



పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాకూర్‌లకు ఆలయ అర్చకులు, జిల్లా ఉన్నతాధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. త్రివేణి సంగమ తీరంలో శాస్త్రోక్తంగా సంకల్పం చెప్పుకుని, వేద మంత్రోచ్ఛారణల మధ్య వారు పుష్కర స్నానాలు పూర్తి చేశారు. అనంతరం నది మాతకు ప్రత్యేక హారతులు ఇచ్చి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. పుష్కర స్నానం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షి స్తూ ఈ పవిత్ర స్నానం ఆచరించినట్లు తెలిపారు. ముఖ్యంగా రైతాంగం పాడిపంటలతో వర్ధిల్లాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని త్రివేణి సంగమ క్షేత్రంలో ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు పేర్కొన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లుపుష్కర క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులను కల్పించిందని మంత్రి స్పష్టం చేశారు. ఘాట్ల వద్ద భద్రతా చర్యలు, తాగునీరు, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రభుత్వ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.




## ప్రీ ప్రైమరీ సెక్షన్ కొరకు అనుమతి మంజూరు చేయాలి

**డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి, అశోక్, తిరుపతి**

గణపురం, మే 31,ప్రభాతవార్త,

గణపురం జిల్లాలో ప్రీ ప్రైమరీ సెక్షన్ కొరకు అనుమతి మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్న ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రీ ప్రైమరీ సెక్షన్ను అనుమతి ఇవ్వాలని డి టి ఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ అశోక్ ఎ తిరుపతి!! డిమాండ్ చేశారు, ఆదివారం!! మండల కేంద్రంలోని ఎమ్మార్సీ ఆవరణలో జరిగిన డిటిఎఫ్ మండల్ కౌన్సిల్ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలో సుమారు 130 ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ సెక్షన్ మంజూరికి అనుమతి ఇవ్వాలని దరఖాస్తు చేసుకుంటే 41 మాత్రమే అనుమతి మంజూరు చేశారని పేర్కొన్నారు. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని చెప్పుతూనే మరోవైపు పాఠశాలలను నిర్వీర్యం చేసే ఈ విధానాలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. ఎందుకంటే రాష్ట్రవ్యాప్తంగా సుమారుగా 15 వేల ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ సెక్షన్ ను నడిపిస్తే పాఠశాలలు మూతపడకుండా నడుస్తాయని అన్నారు, ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి దరఖాస్తు చేసుకున్న ప్రతి పాఠశాలకు ప్రీ ప్రైమరీ సెక్షన్ మంజూరు చేయాలని కోరారు.!! జిల్లా కార్యదర్శి ఎస్ వీరన్న మాట్లాడుతూ జీవో నెంబర్ 19 0 ప్రకారంగా వెంటనే డిప్యూటేషన్లు ప్రారంభించి అమలు చేయాలని దీని మూలంగా జీవో నెంబర్ 317 లో నష్టపోయిన వారికి కొంతమేరకైనా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. తదనంతరం ఎస్ వీరన్న ఎన్నికల అధికారిగా వ్యవహరించి!! !!గణపురం మండ!!ల నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షులుగా చేరాల రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా సురేందర్, ఉపాధ్యక్షులుగా రాజు, ఆడెపు చంద్రకళ,!! కార్యదర్శిగా తిరుమల్ రెడ్డి, కుందే సుస్మిత, సుమలత, జిల్లా కౌన్సిలర్స్, వెంకటేశ్వర్ల చారి, లక్ష్మారెడ్డి, జయ, ఉదయశ్రీ, అనూష, తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి

రేగొండ మే 31 ప్రభాతవార్త :



చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన గోరికొత్తపల్లి మండల కేంద్రంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గోరి కొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన కట్ల సతీష్ (33) వృత్తిరీత్యా ఆదివారం ఉదయం గ్రామ శివారులోని బొక్కి చెరువులోకి చేపల వేటకు వెళ్లాడు. ఈ క్రమంలో చేపలు పడుతుండగా చేపల కోసం వేసిన వల లో చిక్కుకొని ప్రమాదవశత్తు మృతి చెందినట్లు ఎస్సై త్రిలోక్ నాథ్ రెడ్డి తెలిపారు. మృతుని భార్య మౌలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై త్రిలోక్ నాథ్ రెడ్డి తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన సతీష్ మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతునికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మృతి చెందిన సతీష్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కాళేశ్వరంలో శ్రీ మాధవనంద సరస్వతి స్వామీజీని దర్శించుకున్న మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు..

**ప్రభుత్వ ఏర్పాట్లపై స్వామీజీ ప్రశంసలు...**

మహదేవపూర్, మే 31, ప్రభాతవార్త :



సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా 11వ రోజు ఆదివారం కాళేశ్వరం విచ్చేసిన పూజ్య శ్రీ మాధవనంద సరస్వతి స్వామీజీని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు స్వామీజీ ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాకూర్, సీడబ్ల్యూసీ సభ్యులు గొడుగు రుద్రరాజు పాల్గొన్నారు. పుష్కరాల సందర్భంగా భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల పట్ల స్వామీజీ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు. 11వ రోజు కాళేశ్వరానికి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి పుష్కర స్నానాలు ఆచరించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ...పుష్కరాలు ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాధాన్యం కలిగినవని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పవిత్ర స్నానాలు చేయడం ఆనందదాయకమని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా, స్వామీజీ రాష్ట్రం మరియు దేశ ప్రజల సౌభాగ్యంకోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కాళేశ్వరానికి పోటెత్తిన భక్తులు

**ఒక్కరోజే సుమారు 3 లక్షల మంది రాక**

**ఆలయ చైర్మన్ మోహన్ శర్మ వెల్లడి**

మహదేవపూర్, మే 31, ప్రభాతవార్త



సరస్వతి అంత్య పుష్కరాల 11వ రోజు కాళేశ్వరం భక్తజన సందోహంతో కిక్కిరిసిపోయింది. ఒక్కరోజే సుమారు 3 లక్షల మంది భక్తులు కాళేశ్వరం చేరుకుని సరస్వతి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దర్శనం చేసుకున్నట్లు ఆలయ చైర్మన్ మోహన్ శర్మ తెలిపారు. భక్తుల భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. స్నాన ఘాట్లు, తాగునీరు, వైద్య సేవలు, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రత్యేక క్యూలైన్లు, భద్రతా ఏర్పాట్లను అందుబాటులో ఉంచి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పుష్కరాల 11వ రోజు కావడంతో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారని చెప్పారు. భక్తులు ప్రశాంతంగా పుణ్యస్నానాలు చేసి స్వామివారి దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు మోహన్ శర్మ వెల్లడించారు. పుష్కరాల చివరి రోజు సోమవారం కావడంతో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని, దాదాపు 10 లక్షల మంది వరకు భక్తులు వచ్చే అవకాశముందని ఆయన తెలిపారు. అందుకు అనుగుణంగా అదనపు సిబ్బంది, ప్రత్యేక క్యూలైన్లు, తాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. చివరి రోజు వచ్చే ప్రతి భక్తుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పుణ్యస్నానం చేసి స్వామివారి దర్శనం చేసుకునేలా అన్ని చర్యలు తీసుకున్నామని ఆయన స్పష్టం చేశారు. భక్తుల సేవే మా లక్ష్యం... చివరి రోజు వచ్చే ప్రతి భక్తుడికి మెరుగైన సౌకర్యాలు అందిస్తాం అని చైర్మన్ మోహన్ శర్మ తెలిపారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్ జన్మదినోత్సవం సందర్భంగా ఉచిత త్రాగునీటి బోర్ ప్రారంభం

వైరా టౌన్ మే 31 (ప్రభాతవార్త)

వైరా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రైతులు, రైతు కూలీలు మరియు గ్రామీణ ప్రజల త్రాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని పుణ్యపురం గ్రామ పరిధిలో ఉచిత త్రాగునీటి బోర్‌ను ఏర్పాటు చేశారు. ఈ బోర్ ద్వారా పుణ్యపురం, ముద్దునూరు, కేశవాపురం తదితర గ్రామాల పరిసర ప్రాంతాల్లోని పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు మరియు ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటి సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. ఈ త్రాగునీటి బోర్‌ను వైరా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పుట్టినరోజుల పేరుతో అనేక మంది అనవసర ఖర్చులు చేస్తుంటారని, అయితే డాక్టర్ కాపా చంద్రకళ ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే విధంగా త్రాగునీటి బోర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఇటువంటి సేవా కార్యక్రమాలను చేపట్టడం సమాజానికి ఆదర్శప్రాయమని పేర్కొంటూ, ప్రజా ప్రతినిధులు మరియు సేవాభావం కలిగిన ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. సర్పంచ్ దంపతులు శ్రీమతి మరియమ్మ కృష్ణ, నాగేశ్వరరావు, మచ్చా బుజ్జి, మట్టూరు నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ లగడపాటి ప్రభాకరరావు, ఉండ్రు శ్యాంబాబు, పుల్లారావు లగడపాటి శ్రీచరిత తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర స్నానం ఆచరించిన దేవదాయ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్

కాళేశ్వరం(పలిమెల), మే 31, ప్రభాతవార్త



సరస్వతి నది అంత్య పుష్కరాల ముగింపు పర్వంలో భాగంగా దేవదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ తన కుటుంబ సభ్యులతో కలిసి పుష్కర స్నానం ఆచరించారు. నది తీరంలో శాస్త్రోక్తంగా సంకల్పం చెప్పుకుని, పుష్కర విధులను నిర్వహించారు. అనంతరం స్థానిక ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అర్చనలు, పూజా కార్యక్రమాలు జరిపారు. ఈ పర్యటనలో దేవదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ (ఆర్ జేసీ) రామకృష్ణ రావు మరియు ఇతర ఉన్నతాధికారులు ముఖ్య కార్యదర్శి వెంట ఉన్నారు. పుష్కర ఘాట్ల వద్ద భక్తులకు కల్పించిన సౌకర్యాలను, భద్రతా ఏర్పాట్లను ఈ సందర్భంగా అధికారులు పరిశీలించారు. అంత్య పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని శైలజ రామయ్యర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో, అంత్య పుష్కరాల ముగింపు రోజుల్లో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

## సింగరేణి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

భూపాలపల్లి, మే31, ప్రభాతవార్త

సింగరేణి ఎన్నికల్లో గని కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్‌టియు) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రగిరి శంకర్ డిమాండ్ చేశారు. పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో జరిగిన 7వ దఫా గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసి 5, ఐఎన్‌టియుసి 6 డివిజన్లలో ప్రాతినిధ్య హోదాను దక్కించుకోగా ఏఐటియుసి గుర్తింపు సంఘంగా నిలిచిందన్నారు. సింగరేణి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు, కార్మికులకు సీనియారిటీ ప్రకారం క్వార్టర్స్ అలాట్‌మెంట్, 250 గజాల ఇంటి స్థలం, పని స్థలాల్లో పనిముట్లు, సింగరేణిలో భూగర్భ గనులను ఏర్పాటు చేయాలన్నారు. కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్యసదుపాయం కల్పించటం కోసం అత్యాధునిక పరికరాలు, వైద్య సిబ్బందిని నియమించాలని, బదిలీలు, ప్రమోషన్లు పారదర్శకంగా నిర్వహించాలని, వారసత్వ ఉద్యోగాలను కొనసాగించాలని, అన్ని ఏరియాల్లో పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లను వెంటనే అందజేయాలని కోరారు. ఆదాయపు పన్ను విషయంలో పార్లమెంట్‌లో బిల్లు తీసుకువచ్చేందుకు ఒత్తిడి తీసుకురావాలని, రిటైర్‌మెంట్ కార్మికులకు కనీసం పెన్షన్ 15 వేలు అందజేయాలని చంద్రగిరి శంకర్ డిమాండ్ చేశారు.

# గొల్లకుంటలో గుట్టుచప్పుడు కాకుండా మట్టి దందా..?

**-ప్రభుత్వ పనుల పేరుతో**

**అక్రమ రవాణా ఆరోపణలు**

మరిపెడ,మే31,ప్రభాతవార్త: మరిపెడ మున్సిపాలిటి పరిధిలోని రామకృష్ణ వెంచర్ సమీపంలోని గొల్లకుంట నుండి భారీస్థాయిలో మట్టి తరలింపు జరుగుతుండడంపై స్థానికుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత మూడు రోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండా కుంట నుండి మట్టిని తవ్వి తరలిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికుల కథనం ప్రకారం కుంట వద్ద జరుగుతున్న తవ్వకాలపై ప్రశ్నించగా ప్రభుత్వ పనుల కోసం మట్టిని తరలిస్తున్నామని చెప్పినట్లు సమాచారం. అయితే అదే మట్టిని ప్రైవేట్ వ్యక్తులకు ట్రిప్పుకు సుమారు రూ.600చొప్పున విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో ప్రభుత్వ పనుల పేరును



అడ్డుపెట్టుకొని అక్రమంగా మట్టి వ్యాపారం సాగిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వేసవిలో నీరు ఎండిపోయిన చెరువులు, కుంటలను లక్ష్యంగా చేసుకొని కొందరు వ్యక్తులు జెసిబిల సహాయంతో మట్టిని తవ్వి విక్రయించడం పరిపాటిగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు లేకుండా జరుగుతున్న తవ్వకాల వలన ప్రభుత్వ ఆస్తులు దెబ్బతినడంతో పాటు పర్యావరణ సమతుల్యతకు ముప్పు వాటిల్లుతు ందని పేర్కొన్నారు. అక్రమ మట్టి తవ్వకాలపై మైనింగ్, రెవెన్యూ, మున్సిపల్ శాఖ అధికారులు స్పందించి వెంటనే విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకరావాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ పనుల పేరుతో ఎలాంటి అక్రమాలు జరిగి ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మరిపెడలో ఈ అంశం చర్చనీయాంశం కాగా అక్రమ మట్టి రవాణాకు అడ్డుకట్ట పడుతుందా అన్నది వేచి చూడాల్సి ఉంది.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**-బాస్కెట్‌బాల్ పోటీలను ప్రారంభించిన డిఎస్పి తిరుపతిరావు**

గార్ల,మే31,ప్రభాతవార్త:



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని డిఎస్పి తిరుపతిరావు అన్నారు. ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం మూడు జిల్లాల బాస్కెట్‌బాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నిరంతర తెరపి ద్వారా విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. క్రీడల్లో పాల్గొనడం ముఖ్యమని గెలుపోటములు సహజమే అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రవీందర్, ఎస్సై సాయికుమార్, రామన్నగౌడ్, సర్పంచ్ బానోత్ పార్వతిహతిరాంనాయక్, జ్యోతి, వెంకటేశ్వర్లు, నిర్వహకులు జయశంకర్, రిఫరీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల వేతనాల్లో కోతను తీవ్రంగా ఖండిస్తున్నాం

మహబూబాబాద్ టౌన్,మే31,ప్రభాతవార్త:



ఎలాంటి అనుమతి లేకుండా ఉద్యోగుల వేతనాల్లో కోత విదించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ అన్నారు. ఆదివారం టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చీకటి ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం సంబందిత డిడిఓలు వేతనాల బిల్లులో ఈహెచ్ఎస్ డబ్బులు రికవరి చేయకున్నా ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతనాల నుండి రికవరీ చేయడం సరైంది కాదన్నారు. ఎలాంటి విధివిధానాలు, ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండానే మే నెల వేతనం నుండి 1.5శాతం మొత్తాన్ని హెల్త్ కార్డు పేరుతో మినహాయించడం అన్యాయమైన చర్య అన్నారు. ఇది ఉద్యోగుల హక్కులను కాలరాయడమే అన్నారు. ప్రభుత్వం వెంటనే దీనిపై స్పష్టమైన వివరణ ఇవ్వడంతో పాటు ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలను పునఃసమీక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్, కదిరి ప్రభాకర్, విద్యాసాగర్, విజయ్ కుమార్, శివకుమార్, రాజు, వెంకటేశ్వర్లు, మురళి, కార్తిక్, శ్రీనివాస్, మోహన్, మనోహార్ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మతల్లి దేవాలయ నిర్మాణానికి స్థల పరిశీలన

బయ్యారం,మే31,ప్రభాతవార్త: బయ్యారం మండలం కొత్తపేట గ్రామ పంచాయతీ పరిధిలోని యాదవ కులస్తుల ఆరాధ్య దైవం కులదేవత అయిన గంగమ్మ తల్లి దేవాలయ నిర్మాణం చేయుటకు సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్‌ను గ్రామస్తులు కోగ్రా స్పందించిన సర్పంచ్ దేవాలయ నిర్మాణం కొరకు కావాల్సిన భూసేకరణ కొరకు వీసం రామ్మూర్తిని అడుగగా వారి సొంత స్థలమైన గుట్టమీద ఉన్న భూమిన దానం చేయుటకు అంగీకరించారు. గుడి నిర్మాణానికి స్థలాన్ని సర్పంచ్ గ్రామస్తులతో కలసి సందర్శించారు. ఈ కార్యక్రమంలో యాదవ కులస్తులు, సర్పంచ్ పాల్గొని భూదాత వీసం రామ్మూర్తిని అభినందించారు. వెంకన్న, సురేష్, రాజు, లింగయ్య, కొండలరావు, వెంకన్న, మల్లేశం, శ్రీను, శ్రీను, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాత్రి వేళల్లో రహస్య గస్తీ

**-నేరస్థుల కదలికలపై గార్ల పోలీసుల డేగకన్ను**

గార్ల,మే31,ప్రభాతవార్త:



గంజాయి వ్యాపారం, మత్తు పదార్థాల రవాణా, దొంగతనాల నిర్మూలన లక్ష్యంగా గార్ల సర్కిల్ పోలీసులు రాత్రింబవళ్ల అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు. గార్ల,బయ్యారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్.రవీందర్ ఆధ్వర్యంలో ఎస్సైలు ప్రశాంత్ బాబు, సాయికుమార్‌లు సివిల్ డ్రెస్‌లో ద్విచక్ర వాహనాలపై అనుమానిత ప్రాంతాల్లో రహస్య గస్తీ నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగానికి పాల్పడే వారిపై పిడియాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు తమ ప్రాంతాల్లో అనుమానిత వ్యక్తులు కనిపించినా, అసాంఘిక కార్యక్రమాలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

# సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మహబూబాబాద్ రూరల్,మే31,ప్రభాతవార్త:



సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక సంఘం కార్యాలయంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి జెండా ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల ఐక్యత కోసం, హక్కుల పరిరక్షణ సంక్షేమమే లక్ష్యంగా సిఐటియు ట్రేడ్ యూనియన్ గత 56సంవత్సరాల నుండి పోరాటాలు చేస్తుందన్నారు. దేశ కార్మిక ఉద్యమ చరిత్రలో సిఐటియు స్థాపన ఒక కీలకమైన మలుపు అన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుమ్మరికుంట్ల నాగన్న, గుండు సులోచన, బెస్త సంపూర్ణ, తిరుపతక్క, జ్యోతి, లలిత, సరోజన, విజయ, సంధ్య, విజయ, నగేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫి పదవీ విరమణ

మహబూబాబాద్ టౌన్,మే31,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫి తన పదవీకాలం ముగియడంతో ఆదివారం పదవీ విరమణ చేశారు. ముఖ్య పరిపాలన అధికారి శ్రీనివాస్, న్యాయశాఖ ఉద్యోగులు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి జిల్లా ప్రధాన న్యాయమూర్తి దంపతులు అబ్దుల్ రఫీ, హసీనా లను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మహబూబాబాద్ జిల్లా జడ్జి సునిత, జూనియర్ సివిల్ జడ్జి స్వాతిమురారి, పూజ పాల్గొన్నారు. సన్మాన కార్యక్రమానికి నర్సింహమూర్తి, ముబిన్ అహ్మద్ అధ్యక్షత వహించగా పొలెపల్లి శ్రీనివాస్, అనిత, శ్రీనివాస్, స్వాతి, క్రాంతికుమార్, న్యాయశాఖ ఉద్యోగులు, లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# తుడుందెబ్బ సమావేశాన్ని అడ్డుకుంటాం

మహబూబాబాద్ టౌన్,మే31,ప్రభాతవార్త: లంబాడీల ఆత్మగౌరవాన్ని కించపరచడానికే తలపెట్టిన తుడుందెబ్బ సమావేశాన్ని అడ్డుకుంటామని లంబాడి హక్కులపోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ అన్నారు. ఆదివారం మాట్లాడుతూ మైపతి అరుణ్‌కుమార్ అసలైన గిరిజన ఆదివాసి వ్యక్తి కాదని, అతని మాటల మాయలో పడవద్దని సూచించారు. జూన్ 3న పాకాల కొత్తగూడలో నిర్వహించే సమావేశాన్ని అడ్డుకుంటామని ఆ రోజు పరిణామాలకు మంనరతి సీతక్కతో పాటు ప్రభుత్వమే బాధ్యత వహించాల న్నారు. వాసు, బాలాజీ, లాల్‌సింగ్, చక్రవర్తి పాల్గొన్నారు.



## పోలీస్ వాహన తనిఖీ లో గంజా పట్టివేత

నెల్లికుదురు మే 31 ప్రభాతవార్త :

పోలీసుల వాహనాల తనిఖీ లో భాగంగా శనివారం రాత్రి ఇద్దరు వ్యక్తులు హోండా యాక్టివా స్కూటీ పై గంజాయి కలిగి ఉండి ఒక వ్యక్తి పట్టుబడగా మరో వ్యక్తి పరారైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం తాళ్ల అభిషేక్, బైక్ మెకానిక్ మహబూబాబాద్, కూరపాటి వాసు మహబూబాబాద్ కు చెందిన వీరు ఇరువురు గంజాయి కి అలవాటు పడి ఈజీ మనీ కోసం కొనుగోలు చేసిన దాంట్లో కొంత ఇతరులకు విక్రయించి సొమ్ము చేసుకునేవారు ఈ క్రమంలోనే శనివారం సాయంత్రం 6:45 గంటలకు పార్వతమ్మ గూడెం స్టేజ్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా మానుకోట నుండి తొర్రూరు వైపు వస్తూ అనుమానాస్పదంగా కనిపించడంతో స్కూటీ ఆపే ప్రయత్నంలో కూరపాటి వాసు పరారీ కాగా తాళ్ల అభిషేక్ పట్టుబడ్డాడు స్కూటీని సోదా చేయగా 145 గ్రాముల ఎండు గంజాయి దొరకడంతో అతన్ని అదుపులోకి తీసుకొని ఇద్దరు పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు పట్టుబడిన గంజాయి విలువ రూ" 7500 ఉంటుందని పరారీలో ఉన్న వ్యక్తిని త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు కాగా వరుసగా గంజాయి విక్రయదారుల్ని పట్టుకుంటున్న ఎస్సై రమేష్ బాబు తోపాటు సిబ్బందిని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ డిఎస్పి తిరుపతిరావు అభినందించారు

## ఐక్యత, విద్యతో ముందుకు సాగాలని ఐనాల వంశీయులకు పిలుపు

**ఎల్లంపేటలో ఘనంగా ఐనాల వారి ఆత్మీయ సమ్మేళనం**

మరిపెడ, మే 31 (ప్రభాత వార్త)

:వెట్టిచాకిరి నిర్మూలన కోసం ఐనాల వంశీయులు సాగించిన పోరాట స్ఫూర్తిని భావితరాలు కొనసాగించాలని తెలంగాణ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఐనాల సైదులు పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలోని వివిఎన్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన ఐనాల వారి ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య ఉద్యమంతో పాటు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో వెట్టిచాకిరి నిర్మూలన కోసం జరిగిన పోరాటాల్లో ఐనాల వారి పాత్ర విశిష్టమైనదని పేర్కొన్నారు. నిజాం పాలనలో రజాకార్ల దౌర్జన్యాలను ఎదిరిస్తూ వెట్టి మాదిగలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఐనాల వెంకయ్య వంటి నాయకుల ఆత్మగౌరవ పోరాటాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో జరిగిన స్వాతంత్ర్య సమరాలు, దళిత చైతన్య ఉద్యమాలు, వెట్టి విముక్తి పోరాటాల్లో ఐనాల వారి చరిత్రను వెలికితీసి భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. చరిత్రలో మరుగునపడిన వారి త్యాగాలకు అక్షరరూపం ఇవ్వాలని సూచించారు. స్పాట్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐనాల పరశురాములు మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి విద్యే ప్రధాన ఆయుధమని, ఐనాల వంశీయులు విద్యా రంగంలో మరింత పురోగతి సాధించాలని కోరారు. ఉద్యోగాల్లో ఉన్నవారు తమ సమయాన్ని కొంత సమాజ సేవకు కేటాయించి ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా ఐనాల వారి మూలపురుషుల చిత్రపటాలకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఐనాల సురేష్ బృందం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అలాగే ఐదో తరం పెద్దలను, ఆడబిడ్డలను ఘనంగా సన్మానించారు. ఆంధ్రప్రదేశ్‌లోని తిరువూరు, కాకర్లతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల వివిధ గ్రామాల నుంచి సుమారు వెయ్యి మందికి పైగా ఐనాల వంశీయులు ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఐనాల బిక్షం, ఐనాల నవీన్, ఐనాల మైసయ్య, ఐనాల చిన్న ముత్తయ్య, ఐనాల మధు, ఐనాల వెంకన్న, ఐనాల బాబు, ఐనాల వీరస్వామి, ఐనాల కృష్ణ, ఐనాల పుల్లయ్య, ఐనాల నర్సయ్య, ఐనాల రాజేష్, ఐనాల ఉదయ్, ఐనాల శివవర్మ, ఇసంపల్లి వెంకన్న, ఐనాల రాము తదితరులు పాల్గొన్నారు.



## వడదెబ్బతో యువరైతు మృతి

బయ్యారం,ప్రభాతవార్త,మే 31.



బయ్యారం మండలంలోని బాలాజీ పేట పంచాయతీ పరిధిలో వడదెబ్బతో యువరైతు కొత్త చంద్రశేఖర్ (27) మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు శనివారం మధ్యాహ్నం వ్యవసాయ పనుల నిమిత్తం పొలం వద్దకు వెళ్లి పొలంలో పంట వ్యర్థాలను తొలగించి సాయంత్రం ఇంటికి వచ్చి స్పృహ తప్పి పడిపోవడంతో కుటుంబ సభ్యులు అత్యవసర చికిత్స నిమిత్తం హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చంద్రశేఖర్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆదివారం బాలాజీపేటలో మృతుడికి దహన సంస్కారాలు నిర్వహించారు. దీనితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఉన్నత చదువు ద్వారానే గుర్తింపు గౌరవం లభిస్తాయి

**తల్లిదండ్రులు గర్వపడే విధంగా రాణించాలి**

**కే.ఎస్.పి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుమ్మడిదల వెంకటనారాయణ**

**అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సత్కారం**

వైరా టౌన్ మే 31 (ప్రభాతవార్త)



ఉన్నత చదువు ద్వారానే సమాజంలో గుర్తింపు, గౌరవం లభిస్తాయని, జన్మనిచ్చిన తల్లిదండ్రులు పుట్టిన ఊరు గర్వపడే విధంగా జీవితంలో రాణించాలని కె.ఎస్.పి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుమ్మడిదల వెంకట నారాయణ అన్నారు. ఆదివారం వైరా పట్టణంలో కమ్మర శాలివాహన ప్రజాపతి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుమ్మడిదల వెంకట నారాయణ అధ్యక్షతన 202526 విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించిన 30 మంది విద్యార్థులను విద్యార్థులను ఘనంగా సత్కరించారు. శాలువాతో సన్మానించి, షీల్డ్ బహూకరించారు. కొంత నగదు బహుమతి కూడా అందించారు. ఈ సందర్భంగా గుమ్మడిదల వెంకట నారాయణ మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం అడ్డుకాకూడదని, అవరోధాలను అధిగమిస్తూ శ్రద్ధగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. ఉన్నత చదువు ద్వారానే సమాజంలో గుర్తింపు, గౌరవం లభిస్తాయని తెలిపారు. ఇష్టపడి శ్రద్ధగా చదువుకొని తలరాతను మార్చుకోవాలని తెలిపారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులు, పుట్టిన ఊరు గర్వపడే విధంగా జీవితంలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మల్లెల వెంకటనారాయణ, కెఎస్.పి అశ్వారావుపేట ఇంచార్జ్ దరిపెల్లి వెంకటనారాయణ, సత్తుపల్లి ఇంచార్జ్ పోటిబండ్ల రామకృష్ణ, కె.ఎస్.పి నాయకులు కొలిచలం బ్రహ్మయ్య, కొలిచలం గీత, మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, ఇలాసాగరం నరేష్, ఎల్‌ఐసి వెంకటేశ్వరరావు, దరిపెల్లి శ్రీను, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, కొత్తపల్లి నవీన్, ఇనగంటి ప్రసాద్, దండు కృష్ణ, పొనుగోటి లక్ష్మణ్, విలాసాగరం వెంకటేశ్వరరావు, శాదరాసిపల్లి జానీబాబు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

నెల్లికుదురు మే 31 ప్రభాతవార్త :



సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూన్ 3,4 తేదీలలో మండలం లోని మేచరాజుపల్లి లో జరుగు రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ పార్టీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న కోరారు. ఆదివారం మేచరాజుపల్లి లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలలో సామాజిక, ఆర్థిక విషయాలు అర్థం అయ్యేలా ఈ క్లాసులు జరుగుతున్నాయని అన్నారు. కేంద్రం లోని బీజేపీ, రాష్ట్ర లోని కాంగ్రెస్, అమెరికా ట్రంప్ లు అనుసరిస్తున్న విధానాలకు మూలం ఏమిటీ అనే అంశాలు బోధిస్తారని అన్నారు. గుత్త పెట్టుబడి దారులు, సామ్రాజ్యవాదులు దోపిడీని నిరంతరం చేయటానికి పార్టీలను ఎలా ఉపయోగించుకొట్టున్నారో ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించనున్నట్లు తెలిపారు . శిక్షణ తరగతులను ఇల్లందు మాజీ మ్మెల్యే గుమ్మడి నరసయ్య ప్రారంభించనున్నారని తెలిపారు సిపిఐ ( ఎంఎల్ )మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర నాయకులు పాయం చిన్న చంద్రన్న, హమేష్, కొత్తపల్లి రవి సిద్ధాంత రాజకీయ అంశాలు బోధిస్తారని అన్నారు. కావున కార్యకర్తలు ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వారి వెంట డివిజన్ నాయకులు జక్కుల యాకయ్య, ఎస్ సోమేశ్వర్ రెడ్డి, దొడ్డ కేశవులు, తోట రవీందర్, జె ఐలయ్య, కళాధర్ తదితరులు ఉన్నారు

## అగ్నివీర్ కు ఎంపికైన యువకుడికి సన్మానం

నెల్లికుదురు మే 31 ప్రభాతవార్త :

మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన జి గణేష్ భారత సైనిక విభాగంలో భాగంగా అగ్ని వీర్ కు ఎంపిక కాగా యువకుడికి స్థానిక సర్పంచ్ మాదరి ప్రశాంత్ శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన ఊరు తో పాటు దేశానికి సేవ చేయాలనే ఆలోచన యువతలో రావడమే హర్షించదగ్గ విషయం అన్నారు ఉద్యోగ విధులలో దేశం గర్వించేలా పనిచేయాలని దేశ సేవలో పుట్టిన ఊరు శ్రీరామగిరికి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామగిరి సుమన్, పిఎసిఎస్ డైరెక్టర్ బెల్లి నరసయ్య, మద్దెల సమ్మయ్య, పోరండ్ల సోమయ్య, పోతరాజు యాదగిరి, నర్సింగ వెంకన్న, బీరెల్లి శివకుమార్, పోతరాజు వెంకన్న తదితరులు ఉన్నారు



## వామ్మో జూన్..!

( పరకాల ప్రభాత వార్త

)పేద, సామాన్య, మధ్య తరగతి కుటుంబ సభ్యులకు జూన్ నెల భయం పట్టుకుంది. భారాల మాసంగా పిలవబడే ఈ నెలలో ఏదో రూపంలో జనంపై భారాలు పడుతూనే ఉంటాయి. విద్యార్థుల తల్లిదండ్రులకు జూన్ ఫీవర్ మరింత ఎక్కువగానే ఉంటుంది. భరించలేని ఫీజుల భారాలు, పుస్తకాలు, యూనిఫాం ఖర్చులన్నీ ఒకే సారి వస్తాయి. నోట్ల కట్టలతో పిల్లలను పాఠశాలలకు పంపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇక ఖరీఫ్ సీజన్ కూడా ఈ నెల నుంచే ప్రారంభం అవుతుంది. తొలకరి వర్షాలు పడడంతో రైతులు ఖరీఫ్ సేద్యాన్ని ప్రారంభిస్తారు. పంటల సాగు నిమిత్తం పెట్టుబడుల కోసం రైతుల వెతుకులాట ప్రారంభం అవుతుంది. ఓ వైపు విద్యా సంవత్సరం.. మరో వైపు ఖరీఫ్ సీజన్ ఒకే సారి ప్రారంభం కావడంతో అన్ని కుటుంబాలపై ఏదో ఒక రూపంలో జూన్ భారం పడుతుంది. స్కూల్ ఫీజుల భయం..! వేసవి సెలవులు ముగింపు దశకు వచ్చేశాయి. మరో 10 రోజుల్లో పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయి. ఇప్పటికే ప్రయివేటు పాఠశాలలు తెరిచారు. నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లను చేసేస్తున్నారు. **స్కూల్ ఫీజుల భయం.**

.! వేసవి సెలవులు ముగింపు దశకు వచ్చేశాయి. మరో 10 రోజుల్లో పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయి. ఇప్పటికే ప్రయివేటు పాఠశాలలు తెరిచారు. నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లను చేసేస్తున్నారు. పుస్తకాలు వచ్చాయని, వెంటనే తీసుకోవాలంటూ తల్లిదండ్రులకు ఫోన్లమీద ఫోన్లు చేస్తున్నారు. ముందస్తు ఫీజులు, పుస్తకాలు కొనుగోలు చేయాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. కొత్త ఏడాది పిల్లల్ని పాఠశాలలకు పంపాలంటే ఇద్దరు విద్యార్థులు ఉన్న కుటుంబంలో ప్రయివేటు పాఠశాల అయితే రూ.40వేలు, కార్పొరేట్ పాఠశాల అయితే రూ.లక్షకు పైగా ఖర్చు చేయాల్సి ఉంది. ఫీజుల మోతతో తల్లిదండ్రులపై మోయలేని భారం పడుతోంది. విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ నోట్ల కట్టలతోనే పాఠశాలలకు వెళ్లాలి. నర్సరీ స్థాయి నుంచే ఫీజుల రూపంలో రూ.25 నుంచి రూ.50వేల వరకు ప్రయివేటు పాఠశాలలు వసూళ్ల చేస్తున్నాయి. విద్యార్థి తరగతి పెరిగే కొద్దీ ఫీజుల భారం కూడా పెరుగుతూ పోతోంది. హాస్టల్ ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్స్ ఇలా అన్నింటికీ లక్షల్లోనే ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఇంట్లో ఇద్దరు పిల్లల ఉంటే ప్రస్తుతం కొంత ఫీజు కట్టి, పుస్తకాలు, యూనిఫాం తీసుకోవాలంటే రూ.70వేల నుంచి రూ.లక్ష వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇక ఇంటర్, ఇంజినీరింగ్ చదివే విద్యార్థులకు అయితే వారు చదివే కళాశాలలను బట్టి ఒక్కొక్కరికి హాస్టల్, ఫీజులకు రూ.3 లక్షల వరకు ఖర్చు వస్తోంది. నీట్, ఎంసెట్, జెఇఇ, జెఇఇ అడ్వాన్స్‌డ్ తదితర వాటికి మరింత అదనంగా ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. డబ్బున్న వారికి ఇది పెద్ద సమస్య కాకున్నా సామాన్యులు, చిరుద్యోగులకు పెనుభారంగానే ఉంటోంది. ఫీజుల నియంత్రణ అంటూ ప్రభుత్వాలు చెబుతున్న మాటలు నీటిమూటలుగాకూలీలు ఇతరత్రా వాటికి ఎకరాకు రూ.50వేల వరకు పెట్టుబడులు ఖర్చు చేయాల్సి ఉంది. చేతిలో చిల్లిగవ్వ లేక రైతులు పంట సాగుకోసం అప్పులు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

తగంగారం మే 31,ప్రభాతవార్త



ముఖ్యమంత్రి సహాయ నిధి సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు,పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు భూక్య ఉమా సూచనల మేరకు, గంగారం మండల పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గంగారం మండల కేంద్రంలో ఆదివారం దుబ్బగూడెం గ్రామానికి చెందిన గోగు భరత్ కు 35,000 రూపాయల చెక్కును, పోనుగొండ్ల గ్రామానికి చెందిన పేనూక రామ్ చరణ్ తేజ కు 60,000 రూపాయలు విలువ గల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్లు ముడిగే వీరభద్ర పోతయ్య, గుంట రామారావు, జెజ్జరి రాము పూనెం సంధ్య సందీప్, పార్టీ అధికార ప్రతినిధి బూర్కా యాదగిరి, మండల నాయకులు శ్రీను యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈసం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు పై హర్షం

పరకాల మే 31 (ప్రభాత వార్త )

హైదరాబాద్ మైత్రివనంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుపై టిడిపి పరకాల నియోజకవర్గ బాధ్యుడు కందుకూరి నరేష్ ఒక ప్రకటనలు హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ అమీర్‌పేట్‌లో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం అభినందనీయమని అన్నారు. రాజకీయ భేదాలకు అతీతంగా మహనీయుల సేవలను గుర్తించడం గొప్ప విషయమని, విమర్శలను లెక్కచేయకుండా ముందుకు సాగడం రేవంత్ రెడ్డి ప్రత్యేకత అని కొనియాడారు.

## బిఎల్ఆర్ ఆధ్వర్యంలో ఉచిత పెరుగన్నం పంపిణీ

మిర్యాలగూడ, మే 31 ప్రభాతవార్త

మిర్యాలగూడ ఎమ్మెల్యే (బిఎల్ఆర్) ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద ప్రతీ రోజు 3వేల మందికి ఉచిత పెరుగన్నం పంపిణీ కార్యక్రమం ఆదివారం నాటికి 48వ రోజుకు చేరుకుంది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 వరకు ఉచిత పెరుగన్నం పంపిణీ కార్యక్రమం జరుగుతుందని బిఎల్ఆర్ బ్రదర్స్ ప్రకటించారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి హాజరై పెరుగన్నం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణానికి వచ్చే ప్రజలకు, రైతులకు, వ్యాపారులకువేసవికాలం ఉపశమనం కోసం పెరుగన్నం పంపిణీకి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు శ్రేణులు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మామిళ్లగూడెం విద్యార్థినికి ట్రిపుల్ ఐటీ సీటు

మోతె, మే 31 ప్రభాత వార్త..

.మోతె మండలంలోని మామి ళ్లగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని భానోదయ ట్రిపుల్ ఐటీలో సీటు సాధించి ప్రతిభ చాటింది. ఇటీవల విడుదలైన ప్రవేశాల ఎంపిక జాబితాలో ఆమెకు సీటు లభించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ నర్సయ్య తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ట్రిపుల్ ఐటీలో ప్రవేశం పొందడం పాఠశాలకు గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. భానోదయ సాధించిన విజయానికి ఉపాధ్యాయుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల సహకారం తోడ్పడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు అభినందించారు . భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకుని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భానోదయ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని గ్రామస్తులు పేర్కొన్నారు.

## చింతలపాటి మధు బి ఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి.యలగందుల వెంకటేశ్వర్లు

సూర్యాపేట రూరల్ మే 31, (ప్రభాత వార్త )

చింతలపాటి మధు బి ఆర్ఎస్ పార్టీకి తీరనిలోటు అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి యలగందుల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం సూర్యాపేట మండల పరిధిలోని య ర్కారం గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చింతలపాటి మధు ఇటీవల కాలంలో అత్యంత కిరాతకంగా హత్యకు గురైన మరణించినచింతలపాటి మధు దశదినకర్మ ను కుటుంబ సభ్యులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మధు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ మధు పార్టీలో అందరని కలుపుకుపోయి నిబద్ధతగాపనిచేస్తూ ఉండేవాడని పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన ఆ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించేవాడని తన భార్య ను గ్రామ సర్పంచ్ గా చేసుకొని ఐదేళ్ల ప్రజలతో నిత్యం వెన్నంటు ఉండి ప్రజల సమస్యలు తీర్చే వారనిఅలాంటి వ్యక్తి మన ముందు లేకపోవడం చాలా బాధాకరమని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం వారి కుటుంబ సభ్యులన్నీ పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేస్తూ బి ఆర్ఎస్ పార్టీ వారి కుటుంబానికి ఎల్లవేళలా ఆదుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి జీడి బిక్షం, పెన్ పహాడ్ మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షం, నాయకులు ఈదుల యాదగిరి, పులగం రాఘవరెడ్డి,బొడ్డు కిరణ్, ఆవుదొడ్డి ప్రవీణ్, బోర్ర దయాకర్, సందీప్ నేత, గుండ్లపల్లి శ్రీరాములు, మాజీ సర్పంచులు మాజీ, ఎంపీటీసీలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

..నూతనకల్.. మే 31 ప్రభాతవార్త.

. మండల పరిధిలోని గుండ్ల సింగారం ఐఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో నూతనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన (1999 2000) బ్యాచ్) విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్ననాటి మధుర జ్ఞాపకాలను,అనుభవాలను ఒకరికి ఒకరు పంచుకొని ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి మెమెంటోలను అందజేశారు. 25 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత కలుసుకొని తమ జ్ఞాపకాలను నెమర వేసుకొని అమితానందాన్ని పొందినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ చామకూరి శ్రీధర్ గౌడ్ మల్లయ్య దయాకర్ రెడ్డి సుభాష్ మురళి ముత్తయ్య మాణిక్యం అశోక్ పెంటయ్య సాహిన సంధ్య జ్యోతి కవిత ఉమా రేణుక విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక ఇబ్బందులతో మహిళ మృతి

ధర్మసాగర్, మే 31 (ప్రభాతవార్త):

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూరు గ్రామానికి చెందిన సురుగురు పూల ఆర్థిక ఇబ్బందులు,అప్పుల బాధ తట్టుకోలేక గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతిచెందింది.కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, వ్యవసాయం కోసం చేసిన అప్పులు తీర్చలేక తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె ఈ నెల 20న ఇంటి వద్ద గడ్డి మందు తాగింది. వెంటనే కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ సహాయంతో హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.అనంతరం మెరుగైన వైద్యం కోసం బాలసముద్రంలోని మరో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.అయితే ఆరోగ్య పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు మే 31 ఆదివారం ఎంజీఎం ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలోనే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న ధర్మసాగర్ పోలీసులు కేసు నమోదు చేసి,పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మార్చురీకి తరలించారు.మృతురాలికి ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు.అప్పుల బాధ, ఆర్థిక ఇబ్బందుల కారణంగానే ఈఘటనచోటుచేసుకుందని కుటుంబ సభ్యులు పేర్కొంటూ,తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రజాస్వామ్యాన్ని గొంతునులిమే కుట్రలు మానుకోవాలి

పరకాల మే 31 (ప్రభాతవార్త )



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగబద్ధ హక్కులు, ప్రతిపక్షాల గొంతుకలను అణచివేసే దిశగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ మైనార్టీ సెల్ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ బియాబాని ఒక ప్రకటనలో విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో పేగులు తీసి మెడలో వేసుకుంటా, కనుగుడ్లు పీకి గోళీలాట ఆడుతా అంటూ బహిరంగంగా మాట్లాడినా, కాంగ్రెస్ నాయకులు ప్రత్యర్థులను బెదిరించే విధంగా వ్యాఖ్యలు చేసినా, వారిపై ఒక్క కేసు కూడా నమోదు కాలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాకూర్ "అడ్డంగా నరుకుతా" అని వ్యాఖ్యానించారన్నారు.ఇంకొంత మంది కాంగ్రెస్ నాయకులు కత్తుల కోలాటం ఆడుతామని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. అయినప్పటికీ చట్టం వారిపై చర్యలు తీసుకోవడంలో మౌనంగా ఉండటం విచారకరమన్నారు. అయితే, సింగరేణి సంస్థలో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న భారీ అవినీతి, కోట్లాది రూపాయల ప్రజా ధన దుర్వినియోగంపై విచారణ జరపాలని, సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని, కొత్త బొగ్గు గనులు త్రవ్వి సంస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై మాత్రం కక్షసాధింపు ధోరణితో అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడితే కేసులు, కాంగ్రెస్ నాయకులు బెదిరింపులు చేస్తే రక్షణ అనే ద్వంద్వ వైఖరిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. బాల్క సుమన్ పై నమోదు చేసిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేసి, ఆయనను నిర్బంధం లేకుండా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు

# కాళేశ్వరంలో భక్తజన సంద్రం

**సరస్వతి అంత్య పుష్కరాలకు పోటెత్తిన జనం**

**ఆదివారం సెలవు దినం కావడంతో ముక్తీశ్వర క్షేత్రానికి భారీగా తరలివచ్చిన భక్తులు**

**త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు, పితృ తర్పణాలు**

మహదేవపూర్, మే 31, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం భక్తజన సంద్రంగా మారింది. సరస్వతి అంత్య పుష్కరాల వేడుకలు ముగింపు దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా 11వ రోజైన ఆదివారం సెలవు దినం కావడంతో తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. గోదావరి, ప్రాణహిత, అంతర్వాహిని సరస్వతి నదుల కలయిక అయిన త్రివేణి సంగమ తీరం భక్తుల రాకతో కిక్కిరిసిపోయింది. పితృదేవతలకు తర్పణాలుపుష్కర స్నానాల కోసం తెల్లవారుజామున 4 గంటల నుంచే భక్తులు నదీ తీరానికి చేరుకున్నారు. పవిత్ర త్రివేణి సంగమంలో స్నానాలు ఆచరించి, నదీ మాతకు ప్రత్యేక హారతులు ఇచ్చారు. అంత్య పుష్కరాల వేళ నదీ స్నానం చేసి పితృదేవతలకు పిండప్రదానాలు చేయడం అత్యంత పుణ్యదాయకమని భక్తుల నమ్మకం. దీంతో తీరం పొడవునా బ్రాహ్మణుల సమక్షంలో భక్తులు తమ పితృదేవతలకు తర్పణాలు, శ్రాద్ధ కర్మలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పుష్కర స్నానాల అనంతరం భక్తులు శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో కిక్కిరిసిపోయింది. స్వామివారి ఉచిత దర్శనంతో పాటు శీఘ్ర దర్శనం క్యూ లైన్లు భక్తులతో నిండిపోయాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి క్యూ లైన్లలో ఓపికగా వేచి ఉన్నారు. ఒకే పీఠంపై యమధర్మరాజు, పరమశివుడు కొలువై ఉన్న ఈ క్షేత్రంలో స్వామివారిని దర్శించుకుంటే యమగండాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. భక్తులకు





ప్రత్యేక ఏర్పాట్లుభక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ ఈఓ, అర్చకులు, అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు తాగునీరు, మజ్జిగ పంపిణీ చేశారు. స్వామివారికి, అమ్మవారికి అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, పుష్కర అర్చనలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేసింది. నదీ తీరంలో ప్రమాదాలు జరగకుండా లైఫ్ గార్డులను, జాలర్లను అందుబాటులో ఉంచారు.

## నేటితో ముగియనున్న సరస్వతి అంత్య పుష్కరాలు

**ముగింపు వేడుకలకు ముస్తాబైన ఘాట్లు**

**పవిత్ర గోదావరి తీరంలో ముగియనున్న 12 రోజుల మహోత్కృష్ట వేడుక**

**ముగింపు రోజైన నేడు భారీగా తరలిరానున్న భక్తులు.**

మహదేవపూర్, మే 31, ప్రభాతవార్త



సరస్వతి నది అంత్య పుష్కరాలు నేటి ఆదివారంతో ముగియనున్నాయి. గత 11 రోజులుగా అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో సాగిన ఈ నదీ ఉత్సవాలు నేటి సాయంత్రంతో ముగింపు దశకు చేరుకోనున్నాయి. పుష్కరాల ముగింపు రోజైన నేడు ఆదివారం గోదావరి సరస్వతి తీర ప్రాంతాల్లోని పుష్కర ఘాట్లు భక్తుల రద్దీతో కిక్కిరిసిపోనున్నాయి. 12 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ అంత్య పుష్కరాల్లో పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించేందుకు ఆరు రాష్ట్రాల ప్రజలు సరస్వతి నది ఉపనదిగా ప్రవహించే ప్రసిద్ధ తీరాలకు భక్తులు పోటెత్తుతున్నారు. ముగింపు రోజైన నేడు ఘాట్ల వద్ద ప్రత్యేక పూజలు, వేద మంత్రోచ్చారణలు, నదీ హారతి కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు. ఆలయ అధికారులు, స్థానిక యంత్రాంగం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, రక్షణ చర్యలు, క్యూ లైన్లను పర్యవేక్షి స్తున్నారు. చివరి రోజు కావడంతో పుణ్యస్నానాలు ఆచరించి, చదువుల తల్లి జ్ఞాన సరస్వతి దేవిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు తెల్లవారుజాము నుంచే తరలివస్తున్నారు. ఈ 12 రోజుల పాటు నదీ స్నానాలు ఆచరించలేకపోయిన వారు, ముగింపు రోజైన నేడు స్నానం చేసి తీర్థప్రసాదాలు స్వీకరిస్తే అంత్య పుష్కర పుణ్యఫలం దక్కుతుందని అర్చకులు చెబుతున్నారు.

## గంజాయి నిర్మూలనకై సీఐ రవీందర్ తనిఖీలు

బయ్యారం,మే31,ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదేశాల మేరకు గార్ల,బయ్యారం సర్కిల్ పరిధిలో గంజాయి వినియోగానికి ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు యువతను మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు సీఐ రవీందర్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి గస్తీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రవీందర్ ఆధ్వర్యంలో ఎస్సై ప్రశాంతబాబు, సిబ్బందితో కలిసి అర్ధరాత్రి వేళల్లో గంజాయి వినియోగానికి ఆస్కారం ఉన్న అనుమానిత ప్రాంతాలు, నిర్మానుష్య ప్రదేశాలు, గ్రామాల శివార్లు, అటవీ ప్రాంతాలు, చెట్ల పొదలు, ఖాళీ స్థలాలు, జన సంచారం తక్కువగా ఉండే అంతర్గత ప్రాంతాల్లో ప్రత్యేక గస్తీ నిర్వహించి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. సీఐ, ఎస్సై సివిల్ డ్రెస్సుల్లో ప్రత్యేక వాహనాలపై అనుమానిత ప్రాంతాల్లో రహస్య గస్తీ నిర్వహిస్తూ గంజాయి సేవించడం, విక్రయించడం, రవాణా చేయడం వంటి కార్యకలాపాలపై నిఘా పెట్టారు. అదేవిధంగా గుంపులుగా సమావేశమవడం, వికృతంగా ప్రవర్తించడం, రహస్య ప్రదేశాల్లో గుమిగూడడం వంటి చర్యలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తుపదార్థాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగానికి పాల్పడే వారిపై పిడియాక్టు చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మత్తు పదార్థాలకు బానిసైన యువతకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్ ద్వారా కౌన్సిలింగ్, వైద్య చికిత్స అందుబాటులో ఉందని తెలిపారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీస్ హెల్ప్‌లైన్ 8712656999 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.





## కల్తీ మయం

**కోల్‌బెల్ట్ ప్రాంతంలో కల్తీ తినుబండారాలు**

**విచ్చల విడిగా హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లు, రెస్టారెంట్‌లు**

**నిబంధనలు బేఖాతరు...అడ్రస్ లేని ఫుడ్ సేఫ్టీ అధికారులు**

**వ్యాపారులతో అధికారుల కుమ్మక్కు**

భూపాలపల్లి, మే31, ప్రభాతవార్త

కోల్‌బెల్ట్ ప్రాంతమైన భూపాలపల్లి పట్టణంలో కల్తీ ఆహార విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. విచ్చల విడిగా ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లు, రెస్టారెంట్‌లు, హోటళ్లు, బేకరీలు, బిర్యాని సెంటర్‌లు వెలిశాయి. నాణ్యత లేని నాసీ రకం ఆహార పదార్థాలు విక్రయిస్తూ యజమానులు సొమ్ము చేసుకుంటున్నారు. అంతే కాకుండా ఆహార పదార్థాలలో రంగులు, క్రీం, రసాయన పదార్థాలు కలిపి తయారు చేయటం వలన అనారోగ్యంను డబ్బులతో కొని తెచ్చుకుంటున్నారు. నాణ్యత లేని, నాసీ రకం ఆహార పదార్థాలను నియంత్రించాల్సిన ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు అడ్రస్ లేకుండా పోయారు. జిల్లా కేంద్రంలో సంబంధిత శాఖకు కార్యాలయం ఉన్నప్పటికి ఆ శాఖ అధికారి లేనందున వెలవెల బోతున్నది. జిల్లాకు ఫుడ్ సేఫ్టీ అధికారులు లేకపోవటం, ఇంచార్జీలు సైతం వ్యాపారులతో కుమ్మక్కు కావటంతో వారి వ్యాపారం మూడు పూవులు, ఆరు కాయలుగా సాగుతున్నది. ఫుడ్ సేఫ్టీ విభాగంకు చెందిన అధికారుల పర్యవేక్షణ కొరవడటం మూలంగా కల్తీ, నకిలీ ఆహార ఉత్పత్తుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.

**విచ్చల విడిగా విక్రయ కేంద్రాల ఏర్పాటు.......**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సింగరేణి గనులు, చెల్పూర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుతో ఈ పరిసర ప్రాంతాల్లో ఇతర రాష్ట్రాలు చెందిన వారు ఉద్యోగ రీత్యా, వ్యాపార కోసం స్థిరపడ్డారు. వారి ఆహారపు అలవాట్లను సొమ్ము చేసుకోవటం కోసం భూపాలపల్లి, చెల్పూర్ వంటి ప్రాంతాల్లో కల్తీ ఆహార పదార్థాల విక్రయశాలలు ఏర్పాటు అయ్యాయి. బిర్యాని పాయింట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లు, రెస్టారెంట్‌లు, హోటళ్లు, బేకరీలు విచ్చల విడిగా వెలిసాయి. అధిక ధరలతో అమ్మకాలు చేయటంతో పాటు కల్తీమయం కావటంతో వినియోగదారులు రోగాల బారిన పడుతున్నారు. తినడానికి ఎంతో రుచిగా ఉండే విధంగా తయారు చేసిన ఆహార పదార్థాలు వ్యాధిగ్రస్తులను చేస్తున్నాయి. గ్యాస్ట్రిక్ అల్సర్, కడుపునొప్పి తదితర రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. విచ్చల విడిగా ఏర్పాటు చేసిన ఈ వ్యాపారులు ఎటువంటి రశీదులు ఇవ్వకుండా తమకు నచ్చిన విధంగా రేట్లు చెప్పి దోచుకుంటున్నారు. క్రయ విక్రయాలపై ప్రభుత్వంకు ఎటువంటి రుసుము చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయంకు గండి కొడుతున్నారు.

**రసాయన పదార్థాల వినియోగం......**

హోటల్స్‌లో తయారు చేసి అన్నంలో సోడ కలపటం, ఫాస్ట్ ఫుడ్ సెంటర్, బేకరి, రెస్టారెంట్, బిర్యాని పాయింట్లలో రసాయనిక పదార్థాలు వాడటం వలన నోటికి రుచిగా ఉన్నా, తిన్న వారికి తెలియకుండా రోగాలు రావటం జరుగుతుంది. రంగు, రుచి కోసం వాడిన సింథటిక్ ఫుడ్ కలర్స్‌తో తయారయ్యే వంట మసాలలు, కారం, టీ పోడి, స్వీట్లు, కేక్స్, బిస్కెట్లు, ఇలా ప్రతిదీ కల్తీ అవుతోంది. సహజసిద్ధంగా వాడే వస్తువులు వాడటం లేదు. గడువు తీరిన ముడి పదార్థాలను వినియోగించటం, మ్యానుఫాక్చర్, ఎక్స్‌పైరీ తేదీలను ముద్రించని తక్కువ ధరలతో కొనుగోలు వాడటం జరుగుతుంది. తినేవి ప్రాణాంతకమైనా ఆహార పదార్థాలు అని తెలియని ప్రజలకు డబ్బులు పెట్టి అనారోగ్యాన్ని కొంటున్నారు. డేంజరస్ కెమికల్స్‌ను వాడటం, ఇమ్యూన్ బూస్టర్ పౌడర్లు తయారు చేస్తున్నారు. ఈ రోజు మిగిలిన చికెన్, మటన్, ఇతర పదార్థాలను మరుసటి రోజు సైతం వాడి సొమ్ము చేసుకుంటున్నారు. నూనెలను సైతం అదే విధంగా వాడటం వలన ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

**అడ్రస్ లేని ఫుడ్ సేఫ్టీ విభాగం........**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 12 మండలాల్లో ఇప్పటి వరకు ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. గతంలో పనిచేసిన అధికారులు సంబంధిత వ్యాపారుల నుండి నెలసరి మామూళ్లు వసూలు చేసుకోవటం తప్ప చర్యలు తీసుకున్న రోజులు లేకుండా పోయాయి. పలుమార్లు రెస్టారెంట్‌లలో ఆహార పదార్థాలలో కల్తీ ఉందంటూ సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి పట్టించుకున్న దాఖలాలు లేకుండా పోయాయి. బాహాటంగా విచ్చలవిడిగా ఆహార కల్తీ జరుగుతున్నా ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకోకపోవటం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆహార కల్తీ విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## కాళేశ్వరంలో శ్రీ మాధవానంద సరస్వతి స్వామి పుష్కర స్నానం.

### ముక్తీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

### గోదావరి అంత్య పుష్కరాల ముగింపు

### పర్వంలో పాల్గొన్న కొల్చారం పీఠాధిపతి

మహాదేవపూర్, మే 31, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో ఆదివారం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గోదావరి సరస్వతి అంత్య పుష్కరాల ముగింపు పర్వంలో భాగంగా మెదక్ జిల్లా కొల్చారం పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామి కాళేశ్వరం సందర్శించారు. ఉదయం క్షేత్రానికి చేరుకున్న స్వామీజీకి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన త్రివేణి సంగమ తీరంలో శాస్త్రోక్తంగా సరస్వతి అంత్య పుష్కర స్నానం ఆచరించారు. లోకకల్యాణాన్ని కాంక్షి స్తూ నదీమతల్లికి ప్రత్యేక హారతి ఇచ్చి, అర్ఘ్యప్రదానం చేశారు. పుష్కర స్నానానంతరం శ్రీ మాధవానంద సరస్వతి స్వామి శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఒకే పానవట్టంపై కొలువై ఉన్న యమధర్మరాజు (కాళేశ్వరుడు), శివుడు (ముక్తీశ్వర స్వామి) ద్వయ లింగాలకు ఆయన ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని శ్రీ శుభానంద దేవి అమ్మవారిని దర్శించుకుని కుంకుమార్చన చేశారు. స్వామీజీకి వేద పండితులు ఆశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ మహేష్, అర్చకులు, ఆలయ సిబ్బంది, పీఠం నిర్వాహకులు, స్థానిక భక్తులు, పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహణకు ఏర్పాట్లు ముమ్మరం

### జాతీయ జెండాను ఆవిష్కరించనున్న ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

### రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ..

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జూన్ 2వ తేదీన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక అధికారిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హాజరుకానున్నారు. జిల్లా కేంద్రంలో జరిగే ప్రధాన వేడుకల్లో ఆయన పాల్గొని, జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల అనంతరం జరుగుతున్న ఈ వేడుకలను పురస్కరించుకుని, జిల్లాల వారీగా ముఖ్య అతిథులను (వివిపీలను) నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగానే జయశంకర్ భూపాలపల్లి జిల్లా బాధ్యతలను యెన్నం శ్రీనివాస్ రెడ్డికి అప్పగించింది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా ప్రజలు, అధికారులు కలిసికట్టుగా పండుగ వాతావరణంలో జరుపుకునేలా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ వేడుకల్లో భాగంగా తెలంగాణ సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులు అర్పించడంతో పాటు, గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా సాధించిన ప్రగతిని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును ముఖ్య అతిథి తన ప్రసంగం ద్వారా ప్రజలకు వివరించనున్నారు. వివిధ రంగాలలో విశేష ప్రతిభ కనబరిచిన అధికారులను, సిబ్బందిని ఈ సందర్భంగా సత్కరించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.



## గో టు విలేజ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### ఎమ్మార్పీఎస్ పిలుపు...

### కాటారంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం

కాటారం, మే 31, ప్రభాతవా



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టనున్న గో టు విలేజ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యాంబాబు మాదిగ పిలుపునిచ్చారు. కాటారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎమ్ఎస్పీ మరియు అన్ని అనుబంధ సంఘాల సబ్ డివిజన్ స్థాయి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కేశరావు నరేష్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి మడిపల్లి శ్యాంబాబు మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 25 నుంచి జూలై 7 వరకు 40 రోజుల పాటు ప్రతి గ్రామంలోని మాదిగ పల్లెల్లో ఈ కార్యక్రమం సాగుతుందని శ్యాంబాబు వివరించారు. మాదిగ బిడ్డలకు చదువు యొక్క ఆవశ్యకతను వివరించడం, వారిని ఉన్నత చదువులు మరియు ఉద్యోగాల వైపు మళ్లించడమే ఈ యాత్ర ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ పర్యటనల ద్వారా చదువుకున్న విద్యార్థులను, యువతను ఉద్యమంలోకి నూతన నాయకులుగా ఆహ్వానించనున్నట్లు తెలిపారు. వచ్చే జూలై 7న నిర్వహించబోయే 32వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి పల్లెలో పండగ వాతావరణంలో, అత్యంత ఘనంగా నిర్వహించాలని శ్యాంబాబు కోరారు. మాదిగ జాతిని చైతన్య పరిచి, విద్య ఉపాధి రంగాలలో ముందంజలో ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. అత్యవసర సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎమ్ఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ, మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగ, మంతెన చిరంజీవి మాదిగ, మహాదేవపూర్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ, ఇందారపు సిద్దు మాదిగ, మంతెన కరుణాకర్ మాదిగ, సంతోష్, కాటారం మండల సీనియర్ నాయకులు చిట్యాల చంద్రయ్య, చిట్యాల సమ్మయ్య, నీలాల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం అంత్య పుష్కరాల్లో భక్తుల కలకల..సిగ్నల్స్ వెలవెల...!

కాళేశ్వరం(పలిమెల), మే 31, ప్రభాతవార్త

కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాలకు ఆదివారం కావడంతో భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే పుష్కర ఘాట్లు, ఆలయ పరిసరాలు, ప్రధాన రహదారులు భక్తులతో కిక్కిరిసిపోయాయి. దీంతో క్షేత్రం అంతా ఆధ్యాత్మిక సందడితో కళకళలాడింది. అయితే భక్తుల రద్దీ పెరగడంతో మొబైల్ నెట్‌వర్క్ సేవలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వివిధ టెలికాం సంస్థల సిగ్నల్స్ అందకపోవడం లేదా బలహీనంగా ఉండటంతో భక్తులు తమ కుటుంబ సభ్యులు, బంధువులతో సంప్రదింపులు జరపలేక ఇబ్బందులు పడ్డారు. కొందరు తమతో వచ్చిన వారిని గుర్తించేందుకు గంటల తరబడి వెతకాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆన్‌లైన్ చెల్లింపులు, డిజిటల్ లావాదేవీలు కూడా పలుచోట్ల నిలిచిపోవడంతో వ్యాపారులు, భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సైతం ఫోన్ కాల్స్ కలవకపోవడంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేశారు. పుష్కరాల ముగింపు రోజులు కావడం, ఆదివారం సెలవు రోజు కావడంతో రద్దీ మరింత పెరిగిందని అధికారులు తెలిపారు. భక్తుల సంఖ్యకు అనుగుణంగా తాత్కాలిక మొబైల్ టవర్లు ఏర్పాటు చేసి నెట్‌వర్క్ సేవలను మెరుగుపరచాలని పలువురు భక్తులు కోరుతున్నారు.



## ఘనంగా గురుకుల అకాడమిక్ సక్సెస్ మీట్

### కాటారం గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్, కోచ్‌లకు ఘన సత్కారం

### పది ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత, క్రీడల్లో సిల్వర్ మెడల్ సాధించినందుకు పురస్కారాలు

కాటారం, మే 31, ప్రభాతవార్త




హైదరాబాద్‌లోని బాబు జగ్జీవన్ రావు భవన్‌లో శనివారం నిర్వహించిన గురుకుల అకాడమిక్ సక్సెస్ మీట్ 202526 వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కాటారం స్థానిక గిరిజన గురుకుల బాలుర కళాశాలకు అరుదైన గౌరవం దక్కింది. పదో తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి అద్భుత ప్రతిభ కనబరిచినందుకు గాను కళాశాల ప్రిన్సిపాల్ సోమోజిని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గిరిజన గురుకుల సెక్రెటరీ సీతాలక్ష్మి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సోమోజికి రూ. 10,000 నగదు చెక్కు, శాలువా, మెమెంటో అందజేసి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా, అటు చదువుతో పాటు ఇటు క్రీడల్లోనూ ఈ కళాశాల విద్యార్థులు రాణించడం విశేషం. మినీ నేషనల్ హ్యాండ్‌బాల్ టోర్నమెంట్‌లో తెలంగాణ జట్టు తరపున ప్రాతినిధ్యం వహించి, సిల్వర్ మెడల్ (రజత పతకం) సాధించిన కళాశాల విద్యార్థి ఆర్. నిఖిల్ రాజ్‌ను మంత్రి ప్రశంసించారు. విద్యార్థి జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించిన హ్యాండ్‌బాల్ కోచ్ మూల వెంకటేష్ ని కూడా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సెక్రెటరీ సీతాలక్ష్మి లు శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర స్థాయిలో కాటారం గిరిజన గురుకుల కళాశాల కీర్తిని చాటిచెప్పిన ప్రిన్సిపాల్ సోమోజికి, కోచ్ మూల వెంకటేష్ కి కళాశాల టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేశారు.

## కీబోర్డ్ స్వరాలతో గిన్నిస్ ఘనత

### ప్రపంచ వేదికపై ప్రతిభ చాటిన పంచాయతీ అధికారి

కాళేశ్వరం(పలిమెల), మే 31, ప్రభాతవార్త



అసాధారణ ప్రతిభ, పట్టుదల, సంగీ తంపై అంకితభావం ఉంటే ప్రపంచ వేదికపై కూడా గుర్తింపు పొంద వచ్చని మొగుళ్లపల్లి మండల పంచాయతీ అధికారి సుభాష్ చంద్రబోస్ నిరూపించారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన భారీ కీబోర్డ్ ప్రదర్శన పోటీలో పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించిన ఆయనను కాళేశ్వరం గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 2న హైదరాబాద్ లో గిన్నిస్ బుక్ ప్రతినిధుల సమక్షంలో నిర్వహించిన అంతర్జాతీయ కీబోర్డ్ ప్రదర్శనలో ప్రపంచంలోని 22 దేశాలకు చెందిన సుమారు 2,000 మంది కీబోర్డ్ కళాకారులు పాల్గొన్నారు. కళాకారుల ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుభాష్ చంద్రబోస్ గంటపాటు ఏకధాటిగా కీబోర్డ్ వాయించి తన అపూర్వ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. తీవ్రమైన పోటీ మధ్య అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 777 మందిని గిన్నిస్ రికార్డ్ కోసం ఎంపిక చేయగా, వారిలో సుభాష్ చంద్రబోస్ చోటు దక్కించుకోవడం విశేషం. ఈ ఘనతతో ఆయన ప్రాంతానికి, పంచాయతీరాజ్ శాఖకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా కాళేశ్వరం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో డివిజినల్ పంచాయతీ అధికారి మల్లికార్జున్ రెడ్డి, మహాదేవపూర్ ఎంపీడీఓ రవీంద్రనాథ్, ఎంపీవో వీరస్వామి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. సన్మానానికి స్పందించిన సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ, సంగీతం తనకు ఎంతో ఇష్టమని, ఉద్యోగ బాధ్యతలతో పాటు కళాప్రతిభను అభివృద్ధి చేసుకుంటూ ఈ గుర్తింపు సాధించడం ఆనందంగా ఉందన్నారు. ఈ విజయానికి సహకరించిన కుటుంబ సభ్యులు, సహచరులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గోదావరి పుష్కరాలకు రూ.1000 కోట్లు,

### కాళేశ్వరం అభివృద్ధికి రూ.200 కోట్లు: మంత్రి శ్రీధర్ బాబు....

### గతేడాది సీఎం, ఈసారి గవర్నర్.. మంత్రి పొన్నం...

**కాళేశ్వరం(పలిమెల),మే 31,ప్రభాత వార్త:**



సరస్వతి అంత్య పుష్కరాల 11వ రోజైన ఆదివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ బ్రహ్మశ్రీ మాధవానంద సరస్వతి స్వామి త్రివేణి సంగమంలో నిర్వహించిన 'సరస్వతి నవరత్న మాలా హారతి'ని వీక్షి ంచారు.పీఠాధిపతి ప్రత్యేక పూజలు, ఆశీర్వచనం... ఈ సందర్భంగా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. "భక్తులు సరస్వతి పుష్కర స్నానం ఆచరించి స్వామివారి అనుగ్రహం పొందాలి. దేశ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షి స్తున్నా" అని స్వామి అన్నారు.గతేడాది సీఎం, ఈసారి గవర్నర్.. మంత్రి పొన్నం... మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,"గత సంవత్సరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరస్వతి పుష్కరాలు ప్రారంభించారు. ఈసారి గవర్నర్ చేతుల మీదుగా అంత్య పుష్కరాలు ప్రారంభం కావడం గర్వకారణం" అని తెలిపారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, "లక్షలాది భక్తులు పాల్గొంటున్న ఈ మహోత్సవం విజయవంతంగా నిర్వహించడంలో అన్ని శాఖల సమన్వయం కీలకం. గత 11 రోజులుగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది" అని పేర్కొన్నారు.వచ్చే గోదావరి పుష్కరాలకు రూ.1000 కోట్లు ....వచ్చే సంవత్సరం రాబోయే గోదావరి పుష్కరాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు భారీ స్థాయిలో మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం గోదావరి పుష్కరాలకు రూ.1000 కోట్లు కేటాయించింది. కాళేశ్వరం దేవాలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి రూ.200 కోట్ల నిధులు మంజూరు చేశారు అని మంత్రి వెల్లడించారు.కలెక్టర్, ఎస్పీకి అభినందన...జిల్లా కలెక్టర్, ఎస్పీ పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా జరిగాయని మంత్రులు అభినందించారు. భక్తులు సరస్వతి నదిలో పుణ్యస్నానం చేసి, కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని జ్ఞానం, మోక్షం పొందాలని ఆకాంక్షి స్తూ పెద్ద ఎత్తున తరలి వస్తున్నారని తెలిపారు. భక్తజనంతో కాళేశ్వరం కిక్కిరిసిపోగా, కాశీ పండితులచే నిర్వహించిన సరస్వతి నవరత్న మాలా హారతి, సరస్వతి మాత దర్శనం భక్తులను ఆధ్యాత్మికంగా మంత్రముగ్ధులను చేసింది. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఊట్కూరు గ్రామ కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు అధ్యక్షులుగా సిలివేరు కోటేశ్వరరావు ఎన్నిక

**కామేపల్లి, మే 31 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామం లో గ్రామ కాంగ్రెస్ కమిటీని ఏర్పాటు చేశారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బా ధ్యులు సమావేశమై ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నిక చేశారు.గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా సిలివేరు కోటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా షేక్ హాఫిజ్,వైస్ ప్రెసిడెంట్ గా గొట్టం మురళీ కృష్ణ,ప్రధాన కార్యదర్శిగా ముక్తి వేణు,కార్యదర్శిగా నూకల శ్రీను,ఆర్గనైజింగ్ సెక్రటరీగా కొండపర్తి రవి ఎన్నికయ్యారు.అదే విధంగా కార్యవర్గ సభ్యులుగా తుములూరి ముతయ్య, ఏ పూరి రామలింగయ్య,గుంపెనపల్లి రామ కృష్ణ,తిరుపతి రాఘవులు,వర్ల రాములు, గుడిమెట్ల రాజు,ముక్తి రామారావు, చింతల రాములు,మలికంట అంజయ్య,కారం హనుమంతరావులు ఎన్నిక కావడం జరిగింది.గౌరవ సలహాదారులుగా సామినేని భాస్కరరావు,సామినేని అప్పారావు, కర్నాటి రాజేంద్రప్రసాద్, మానుకొండ సంజీవ్, షేక్ ఖాదర్ మియా,గుడిమెట్ల శీను, మల్లికంటి లక్ష ్మయ్య,తూములూరి వెంక టేశ్వర్లు,గుడిమెట్ల వెంకటేశ్వర్లు, నిమ్మన గొట్టు వీరన్న,సామినేని రవి, ఏపూరి వెంకటేశ్వర్లు లను ఎన్నుకోవడం జరిగింది.నూ తనంగా ఎన్నికైన గ్రామ కాంగ్రెస్ కమిటీనిజిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్, జిల్లా కార్యదర్శి షేక్ పత్తే మహమ్మద్, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా నాయకులు తదితరులు శాలువా కప్పి అభినందించారు.

## కాళేశ్వరంలో వైభవంగా సరస్వతి అంత్య పుష్కరాలు...

### నవరత్న మాలా హారతిని వీక్షించిన మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ఆధ్యాత్మికతతో కిక్కిరిసిన కాళేశ్వరం...

### సరస్వతి అంత్య పుష్కరాల్లో పాల్గొన్న మంత్రులు, పీఠాధిపతి

**మహాదేవపూర్, మే 31, ప్రభాతవార్త**



సరస్వతి అంత్య పుష్కరాలు 11వ రోజు ఆదివారం రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, శ్రీశ్రీశ్రీ మాధవా నంద సరస్వతి స్వామి సరస్వతి నవరత్న మాలా హరతిని వీక్షి ంచారు.ఈ సందర్భంగా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ బ్రహ్మశ్రీ మాధవానంద సరస్వతి స్వామి సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. స్వామి మాట్లాడుతూ, భక్తులు సరస్వతి పుష్కర స్నానం ఆచరించి స్వామివారి అనుగ్రహం పొందాలని, దేశ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు.రాష్ట్ర రవాణా



శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గత సంవత్సరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరస్వతి పుష్కరాలు ప్రారంభించారని, ఈసారి గవర్నర్ చేతుల మీదుగా అంత్య పుష్కరాలుగా ప్రారంభమవడం గర్వకారణమని తెలిపారు. ఐటి , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ లక్షలాది భక్తులు పాల్గొంటున్న ఈ మహోత్సవం విజయవంతంగా నిర్వహించడంలో అన్ని శాఖల సమన్వయం కీలకమని పేర్కొన్నారు.భక్తులు సరస్వతి నదిలో పుణ్యస్నానం చేసి, కాలేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని జ్ఞానం, మోక్షం పొందాలని ఆశిస్తూ పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. గత 11 రోజులుగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసిందని తెలిపారు. వచ్చే సంవత్సరం రాబోయే గోదావరి పుష్కరాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు భారీ స్థాయిలో మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వేయి కోట్లు గోదావరి పుష్కరాలకు కేటాయించిన ట్లు తెలిపారు. కాలేస్వరం దేవాలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి 200 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు.జిల్లా కలెక్టర్, ఎస్పీ పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా జరిగాయని అభినందించారు. కొనసాగుతున్నాయి.భక్తజనంతో కాలేశ్వరం కిక్కిరిసిపోగా, కాశీ పండితులచే సరస్వతి నవరత్న మాలా హారతి, సరస్వతి మాతా దర్శనం భక్తులను ఆధ్యాత్మికంగా మంత్ర ముగ్ధులను చేసింది.

## 10 వ రోజుకు చేరిన వీ ఎల్ వో ల సమ్మె

**తల్లాడ మే 31 ప్రభాతవార్త**

వి ఎల్ వో లు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన శాంతియుత ఆందోళన ఆదివారం పదో రోజుకు చేరింది ఈ సందర్భంగా వారు ముఖానికి నలదుస్తులు ధరించి నిరసన తెలిపారు అనంతరం మాట్లాడుతూ తాము తమకు కనీస వేతనం 20000 రూపాయలు ఇవ్వాలని సీసీలుగా పదోన్నతి కల్పించాలని హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని ప్రభుత్వానికి నోటీసులు అందజేసి వేచి చూడగా ఫలితం లేకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితిలో సమ్మెకు దిగగా ప్రభుత్వం నేటి వరకు చర్చలకు పిలవకపోవడం శోచనీయమని జేఏసీ నాయకురాలు ఆరోపించారు ప్రభుత్వం ఇప్పటికైనా ఆందోళన చేస్తున్న తమ సమస్యలపై చర్చకు రావాలని లేనిపక్షంలో భవిష్యత్తులో జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు

## ఏన్కూరులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తాతా మధుసూదన్ జన్మదిన వేడుకలు

**ఏన్కూరు, మే 31, ప్రభాతవార్త**



:ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు..శాసన మండలి సభ్యులు తాతా మధుసూదన్ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నందు బీఆర్ఎస్ పార్టీ దిమ్మ దగ్గర స్థా నిక బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిలుగా వైరా నియోజకవర్గ బీఆ ర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు..బాదావత్తు బాలాజీ హాజరై కేక్ కట్ చేసి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు తినిపించారు.ఈ సందర్భంగా గిరిబాబు..బాదావత్తు బాలాజీ తాతా మధుసూదన్ కు ఫోన్ లో శుభాకాంక్షలు తె లిపారు.అనంతరం..గిరిబాబు..బాలాజీ మాట్లాడుతూ..తాతా మధుసూదన్ నిండు నూరేళ్లు..ఆయురారోగ్యాల తో..సుఖ సంతోషాలతో చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని వారు ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు భుక్యా వినోద్ కుమార్, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, పొన్నం హరికృష్ణ,భుక్యా ధర్మా నా యక్,భుక్యా శివ నాయక్,భుక్యా బాలాజీ నాయక్, షేక్ బాజీ, షేక్ చాంద్ పాషా, కడియాల సుధాకర్,గుగులోత్ మజిలాల్, గుగులోత్ శంకర్, రాచబంటి వీరభద్రం ,వెంకటేష్, ఉద్యమకారులు గిద్దిగిరి సత్యనారాయణ,కొంటూ సాంబయ్య,ఇంజం దేవదాసు,పార్టీ కార్యకర్తలు, అభిమానులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

### ఎమ్మెల్యే కోరం కనకయ్య

**కామేపల్లి, మే 31 ప్రభాతవార్త:**



వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.కామేపల్లి మండలం ముచ్చర్ల లో నూతనంగా ఏర్పాటు చేసిన శతకోటి భద్రమ్మ,భద్రయ్య ఫిల్లింగ్ స్టేషన్ ను ఎమ్మెల్యే కోరం కనకయ్య, ముచ్చర్ల స ర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ తో కలసి ఆదివారం ప్రారంభించారు.ద్విచక్ర వాహనదారులకు ఎమ్మెల్యే ఈ సందర్భంగా పెట్రోల్ కొట్టారు.అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మా ట్లాడుతూ వాహనదారుల ప్రయోజనార్థం ్నబకు ఏర్పాటు చేయటం గొప్ప విషయం అన్నారు.నిర్వాహకులు శతకోటి వీరచంద్రరావు, వివిధ పార్టీల నాయకులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పత్తే మహమ్మద్, మాజీ సొసైటీ చైర్మన్ తీర్థాల చిదంబర రావు,కీసర విష్ణువర్ధన్ రెడ్డి, సొసైటీ చైర్మ న్ ధనియాకుల హనుమంతరావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్రకుమార్,స్థానికులు మోతుకూరి సీతయ్య,కోల వెంకటేశ్వర్లు, నున్న ప్రభాకర్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

